PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 147 | విజయవాడ, బుధవారం 28 డిసెంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 28 December 2022 | Rs

వికలాంగుల పట్ల కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యం

- హక్కుల చట్టం అమలుకు నోచుకోవడం లేదు
- వికలాంగుల సంక్షేమానికి కేరళ ప్రభుత్వం ప్రాముఖ్యత
- ఎన్‌పిఆర్‌డి జాతీయ సదస్సులో కేరళ మంత్రి ఆర్ బిందు

లోపలి పేజీలో..

వన్డేలకు రోహిత్, టి20లకు హార్దిక్ సారథ్యం

- శివమ్ మావి, ముఖేష్ కుమార్ అరంగేట్రం
- శ్రీలంకతో సిరీస్‌కు జట్లను ప్రకటించిన బిసిసిఐ

లోపలి పేజీలో..

'సంక్షేమం'పై సోషల్ ఆడిట్

నవరత్నాలు ద్వైవార్షిక నిధుల మంజూరులో సిఎం

2.90 లక్షలమందికి రూ.590.91 కోట్లు

39 లక్షల నుంచి 62.70 లక్షలకు పెన్షన్లు పెంపు



'నవరత్నాల'కు చెక్ ద్వారా నిధులు విడుదల చేస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

సంక్షేమ పథకాల లబ్ధిదారుల అర్హుల జాబితాను సోషల్ ఆడిట్ చేయనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. నవరత్నాలు ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమాన్ని మంగళవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను బటన్ నొక్కడం ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో సిఎం జమ చేశారు. అనంతరం మాట్లాడుతూ సోషల్ ఆడిట్‌లో భాగంగా లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో పెడతామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగానే కొంతమందికి నోటీసులు ఇచ్చారని, వారి వద్ద వివరణ తీసుకుని అర్హులైతే పెన్షన్ కొనసాగిస్తారని, లేనిపక్షంలో ఇవ్వబోరని వివరించారు. రీ వెరిఫికేషన్ చేసుకోకుండా ఎటువంటి చర్యలూ తీసుకోరని తెలిపారు. నోటీసు ఇస్తేనే పెన్షన్ తీసేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. అర్హులందరికీ పథకాలను అందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఒకవేళ అర్హులకు రాకపోతే దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని అన్నారు. జనవరి నుండి మే నెల వరకు, మే నుండి డిసెంబర్ వరకు లబ్ధిదారుల జాబితాను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికేనని, పెత్తరనం చలాయించడానికి కాదని చెప్పారు. లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగుతోందన్నారు. 36 నెలలకాలంలో ఒక్క బటన్ నొక్కడం ద్వారా రూ.1.85 లక్షల కోట్లను ప్రజలకు అందించామని తెలిపారు. అలాగే నాన్ డిబిటి పథకాలు ఇళ్లు, ఇళ్లస్థలాలు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, ట్యాబులు, విద్యాకానుక కలిపి మొత్తం 3.30 లక్షల కోట్లను అందరికీ ఇచ్చామని వివరించారు. వీటన్నింటిలో జిల్లా కలెక్టర్ల పాత్ర చాలా కీలకమని చెప్పారు. ప్రభుత్వానికి వాళ్లే చెవులు, కళ్లని చెప్పారు. గత ప్రభుత్వం 39 లక్షల పెన్షన్లు ఇస్తే ప్రస్తుతం 62.70 లక్షల మందికి నెలకు రూ.1770 కోట్లు ఇస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాల్లో అర్హులు మిస్ కాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి మేరుగ నాగార్జున, అగ్రిమిషన్ ఛైరమన్ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, సిఎస్ జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, వివిధ పార్టీలు, సంస్థల నాయకులు

సర్కారు అణచివేతపై పోరుకు

ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

- రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అణచివేత విధానాలపై పోరాటమే లక్ష్యంగా ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఏర్పాటైంది. తెలుగుదేశం పార్టీ ఆహ్వానంపై మంగళవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఈ మేరకు నిర్ణయించాయి. 'ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం-ప్రజాస్వామ్య రక్షణ' అనే అంశంపై జరిగిన ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదికగా రాష్ట్రపర్యటనకు రానున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం సమర్పించాలని సమావేశం నిర్ణయించింది. పోలీసుల ఏకపక్ష, దమన నిరంకుశ చర్యలను నిరసిస్తూ బాధితులకు అండగా నిలవాలని, గ్రామ, మండల స్థాయిలో ప్రజల్ని చైతన్య పరచే కార్యక్రమాల్ని నిరంతరం కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం, అర్ధరాత్రిళ్లు ఇళ్లలోకి చొరబడి బలవంతంగా తీసుకెళ్లడం, సోషల్ మీడియాలో పోస్టులపెట్టారంటూ నిర్బంధిస్తున్నారని విమర్శించారు. బడుగు, బలహీనవర్గాలపై ఈ ప్రభుత్వం దాదాపు 1,655 కేసులు పెట్టిందన్నారు. మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ, పాలకుల దోపిడీపై గ్రామాల్లో ఎవరైనా నోరెత్తితే పింఛన్లు, రేషన్ కార్డులు తీసేస్తున్నారని, ఇళ్లు కూల్చేస్తున్నారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, అటువంటి సంప్రదాయమే రాష్ట్రంలోనూ మరింత భయంకరంగా అమలవుతోందని చెప్పారు. ప్రధాని మోడీ అండ చూసుకొని జగన్ ఇంకా పెట్రేగిపోతున్నారని విమర్శించారు. ధర్నాలు, ర్యాలీలు చూస్తేనే రాష్ట్ర ప్రభుత్వం భయపడిపోతోందన్నారు. జిల్లా కలెక్టర్లకు తెలియకుండానే పోలీసులు ఎక్కడపడితే అక్కడ సెక్షను 144,30లు అమలు చేస్తున్నారన్నారు. కోర్టుల తీర్పులను సైతం రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వస్తే ప్రజా ఉద్యమాలకు అనుమతి ఇస్తామని, ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడతామని టిడిపి హామీ ఇచ్చి ముందుకొస్తే ప్రజలకు విశ్వాసం ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

మిగతా 2లో

లోపలి పేజీల్లో..

'ఉపాధి'పై పచ్చి అబద్ధాలు

- పనులకు డిమాండ్ తగ్గిందంటున్న కేంద్రం
- సకాలంలో నిధులివ్వకుండా రాష్ట్రాలపై కక్షసాధింపు

ఎకరాకు రూ.25 వేల పరిహారం

- తుపాను వల్ల నష్టపోయామన్న పొగాకు రైతులు
- బోర్డు కార్యాలయం వద్ద ధర్నాలో డిమాండ్

ఇళ్లపట్టాలు, పక్కా గృహాల సాధనకు 'పేదల పాదయాత్ర' ప్రారంభం

ప్రభుత్వరంగమే ప్రత్యామ్నాయం

- విలేకరుల సమావేశంలో కేరళ మంత్రి రాజేష్
- రాష్ట్రాలపై కేంద్రం ముప్పేట దాడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలకు ప్రభుత్వరంగమే ప్రత్యామ్నాయమని కేరళ స్థానిక స్వపరిపాలన, ఎక్సైజ్ శాఖల మంత్రి ఎం.బి. రాజేష్ అన్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞానకేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం, విస్తరించడం ద్వారానే ప్రజలపై భారాలు మోపే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టగలమని చెప్పారు. ఈ దిశలో కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రయివేటు రంగం ఉన్నప్పటికీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో సాధ్యమైనంత మేరకు భారాల నుండి ఉపశమనం కలిగిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కేరళలో విద్య, వైద్య రంగాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు చేపడుతున్న చర్యలను వివరించారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగానే రాష్ట్రాలపై ముప్పేట దాడి చేస్తోందని చెప్పారు. రాజకీయంగా, శాసన వ్యవస్థద్వారా, రాష్ట్రాల ఆర్థిక మూలాలను దెబ్బతీసేలా మోడీ సర్కారు ఈ దాడులు చేస్తోందని తెలిపారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం ప్రజల సహకారంతో వీటిని తిప్పికొడుతూనే ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తీసుకువస్తున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 54 లక్షల మందికి నెలవారీ పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ఇప్పటి వరకూ రూ.70 వేల కోట్లు ఖర్చు చేశామని, దీనిలో మూడువేల కోట్లు ప్రభుత్వ విద్యకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. నీతి ఆయోగ్

మిగతా 2లో

మోడీ వద్ద స్పష్టమైన హామీలు తీసుకోండి

- సిఎం జగన్‌కు శ్రీనివాసరావు సూచన

ప్రధాని మోడీని కలిసేందుకు వెళుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విభజన హామీలు, పోలవరం, విశాఖపట్నం స్టీలు ప్లాంటు తదితర అంశాలపై స్పష్టమైన హామీ తీసుకురావాలని, లేనిపక్షంలో రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టినట్లు భావించాల్సి వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మోడీని నిలదీయాలని అన్నారు. పోలవరం కేంద్రం బాధ్యతని, అయినా పట్టనట్లు వ్యవహరిస్తోందని వివరించారు. గిరిజనుల విషయంలో అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వడం లేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులను వేధిస్తోందని, వారాలు, నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. ఈ సమస్యలన్నిటిపై దృష్టి సారించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

అందరికీ స్మార్ట్ మీటర్లు

- 2025 మార్చిలోగా ఏర్పాటు
- భారం వినియోగదారులపైనే
- వ్యవసాయ పంప్‌సెట్లకు ప్రభుత్వం భరిస్తుంది
- ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

స్మార్ట్ మీటర్ గురించి వివరిస్తున్న విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వెల్లడించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డిఎస్ఎస్)లో భాగంగా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 2025 మార్చి నాటికి అన్ని చోట్లా స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రప్రభుత్వం ఆదేశించిందని, ఆ ప్రకారమే రాష్ట్రప్రభుత్వం గతంలో ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ కనెక్షన్లకు బిగించే మీటర్ల భారం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. గృహాలు, పరిశ్రమలకు బిగించే స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల భారం వినియోగదారులు భరించాలని వెల్లడించారు. మొదటి దశలో 500 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వాడే 27లక్షల మంది కనెక్షన్లకు బిగిస్తామన్నారు. వీటికి త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ ధర సుమారు రూ.7 వేల వరకు, ఐఆర్‌డిఎ మీటర్ ధర రూ.9,600 వరకు ఉంటుందన్నారు. టెండర్ల నాటికి ధర మారే అవకాశం ఉందన్నారు. రెండో దశలో 500 యూనిట్ల కంటే తక్కువ వినియోగించే కనెక్షన్లకు కూడా బిగిస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్

మిగతా 2లో

మంత్రి విడదల రజినికి హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

గ్రానైట్ తవ్వకాల ఎన్‌ఒసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) జారీ అంశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజినీకి రాష్ట్ర హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో కడప జిల్లా ఎంపి అవినాష్‌రెడ్డి మామ ప్రతాపరెడ్డితో పాటు రెవెన్యూ, పోలీస్ అధికారులకూ నోటీసులు ఇచ్చింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడిలో 91 ఎకరాల అసైన్డ్ భూముల్లో గ్రానైట్ తవ్వకాలకు అనుమతిచ్చే విషయంలో మంత్రి విడదల రజిని హస్తం ఉందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ మంత్రితోపాటు, చిలకలూరిపేట తహాశీల్దార్, చిలకలూరిపేట రూరల్ సిఐ, రూరల్ ఎస్ఐతో పాటు పలువురికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

అంతా రహస్యమే!

- నలుగురు కార్మికుల మృతిపై కుటుంబాలకు సమాచారం ఇవ్వని 'లారస్'
- సిఐటియు ఆందోళనతో కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు పరిహారానికి యాజమాన్యం అంగీకారం

లోపలి పేజీలో..

కాంట్రాక్టు కార్మికుడు వెంకట్రావు మృతితో రోదిస్తున్న ఆయన భార్య దేవి

కేంద్రం, రాష్ట్రాల మధ్య బలోపేత సంబంధాలు

- ప్రధాని మోడీకి కేరళ సిఎం విజయన్ వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య సంబంధాలు బలోపేతం చేయాల్సిన అవసరముందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విన్నవించారు. మంగళవారం నాడిక్కడ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో మోడీతో విజయన్ భేటీ అయ్యారు. కోవిడ్-19 కొత్త వేరియంట్‌తో ముప్పు పొంచివుందన్న కథనాల నేపథ్యంలో మహమ్మారి నివారణకు తీసుకోవాల్సిన సన్నాహాలపై ఇరువురు చర్చించారు. రాష్ట్రాల్లో వివిధ దశల్లో ఉన్న జల జీవన్ మిషన్, జాతీయ రహదారులు వంటి కేంద్ర ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కేరళలో జాతీయ రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మోడీకి విజయన్ తెలిపారు. కేరళకు చెందిన ప్రసిద్ధ నృత్యరూపకం 'కథాకళి' నమూనా ప్రతిమను ఈ భేటీ సందర్భంగా మోడీకి విజయన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయన్ ప్రధాన కార్యదర్శి విపి ఆనందం కూడా పాల్గొన్నారు.

ఎంత గొప్పస్థాయికి ఎదిగినా

మూలాలు మర్చిపోవద్దు

- ఆత్మన్యూనత దరిచేరనీయొద్దు
- విద్యార్థులతో ముఖాముఖిలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

విద్యార్థులతో ముఖాముఖిలో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఎంత గొప్ప స్థాయికి ఎదిగినా మన మూలాలు, సంస్కృతిని మరవొద్దని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారైనా, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారైనా తన సొంత సంస్కృతిని చూసి గర్వపడాలని పేర్కొన్నారు. శీతాకాల విడిదికి హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి మంగళవారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యా సంస్థ క్యాంపస్‌లో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. హైదరాబాద్ ఐటి ఫార్మా సహా ఇతర రంగాల్లో పురోగతి సాధించిందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలు, గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన వారు పట్టణ ప్రాంత జీవనం చూసి ఆత్మన్యూనతను దరిచేరనీయొద్దని విద్యార్థులకు సూచించారు. సంస్కృతి పరిరక్షణ హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని వివరించారు. మన విశిష్ట సంస్కృతే మన ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. రాజ్యాంగం మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని తెలిపారు. అన్ని రంగాల్లోనూ మహిళలు ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. అన్ని విషయాల్లో మనం అమెరికాతో పోల్చుకోవద్దన్నారు. భారత్‌లో ఉన్నన్ని కులాలు, భాషలు, మతాలు, వైవిధ్యం అమెరికాలో లేవని తెలిపారు. పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుంచే మానవీయ విలువలు నేర్పాలని రాష్ట్రపతి సూచించారు. భారతదేశంలో యవశక్తే దేశానికి సానుకూలమైన అంశమన్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దేశ మహోన్నత పదవిలో మహిళ ఉండడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఏదైనా చేయాలనే ఆలోచన విద్యార్థుల్లో రావాలన్నారు. తెలంగాణ చరిత్రను తెలియజేసేలా కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను రాష్ట్రపతి తిలకించారు. అనంతరం హైదరాబాద్ శివారులోని సర్దార్ వల్లబాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీని ఆమె సందర్శించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు నివాళు లర్పించారు. అకాడమీలో శిక్షణ పొందుతున్న ఐపిఎస్‌లతో సమావేశమయ్యారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ తమిళిసై, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు.

వికలాంగుల పట్ల కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం

- హక్కుల చట్టం అమలుకు నోచుకోవడం లేదు
- వికలాంగుల సంక్షేమానికి కేరళ ప్రభుత్వం ప్రాముఖ్యత
- ఎన్‌పిఆర్‌డి జాతీయ సదస్సులో కేరళ మంత్రి ఆర్ బిందు

సదస్సులో మాట్లాడుతున్న కేరళ రాష్ట్ర ఉన్నత విద్య, సామాజిక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ ఆర్.బిందు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలుకు నోచుకోవడం లేదని, వికలాంగుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని కేరళ రాష్ట్ర ఉన్నత విద్య, సామాజిక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ ఆర్.బిందు అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) అఖిల భారత మూడో మహాసభలో భాగంగా 'విద్య, ఉపాధి, ఆరోగ్యం, సంక్షేమం, సాధికారత' అనే అంశాలపై సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య అధ్యక్షతన పోచంపల్లిలోని డాక్టర్ భారతీరావు రిహాబిలిటేషన్ సెంటర్‌లో మంగళవారం జాతీయ సదస్సు జరిగింది. ముఖ్యవక్త బిందు మాట్లాడుతూ పార్లమెంటులో 2016లోనే ఆమోదం పొందిన వికలాంగుల హక్కుల చట్టం నేటికీ అమలుకోలేదని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్‌పిఆర్‌డి చేపట్టిన పలు ఉద్యమాల ఫలితంగా వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారన్నారు. యాక్సెస్‌బుల్ ఇండియా అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం విషయంలో పూర్తి వ్యతిరేక దిశలో పనిచేస్తోందని విమర్శించారు. వికలాంగులు, వారి హక్కులు, వారికి కల్పించాల్సిన సదుపాయాలు తదితర అంశాలను 2020లో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. సమాజంలో వికలాంగులు కూడా ముఖ్యమైన భాగమని, వారి సంక్షేమం, అభ్యున్నతిని పౌర సమాజంతోపాటు ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలోని లోపాలను సరి చేయకుండా నూతన విద్యా విధానం పేరిట సాంకేతికతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని విమర్శించారు. 2007 అక్టోబర్‌లో వికలాంగుల అంతర్జాతీయ కన్వెన్షన్‌లో భాగంగా చేరిన మన భారతదేశం నేటికీ వికలాంగులకు కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో, వారిపట్ల వివక్షను రూపుమాపే దిశలో ఇంకా చాలా వెనుకబడి ఉందని తెలిపారు. వికలాంగులకు ఎలాంటి అవరోధాలూ లేకుండా ప్రజా రవాణా, ప్రజా పంపిణీ వ్యవస్థలు అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వారికి ఆర్థిక చేయూతతోపాటు గౌరవంగా బతికే విధంగా సమాన హక్కులను, అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

వికలాంగులకు మేం ఎంతో భరోసానిచ్చాం

కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వికలాంగుకు భరోసానిస్తూ ఎంతో పురోగతిని సాధించిందని ఆర్.బిందు తెలిపారు. కోవిడ్ కాలంలోనూ వికలాంగులను ఆదుకుందన్నారు. కేరళ సామాజిక భద్రత మిషన్ కింద అమలవుతున్న అనుయాత్ర, అధి జీవనం, కైవల్య, స్వాశ్రయ తదితర పథకాల గురించి వివరించారు. ప్రధానమైన సామాజిక ఆర్థిక పరిపాలన వ్యవహారాలను, విషయాలను ప్రభుత్వాలు పట్టించుకోకుండా.. సున్నితమైన కుల, మత ప్రాంత వైరుధ్యాలను రెచ్చగొడుతున్నారని, ఈ ఉచ్చులో పడకుండా సమాజ పురోగతికి, సమాజంలోని అంతర్భాగమైన వికలాంగుల గౌరవప్రద జీవనానికి అవసరమైన అన్ని హక్కులను సాధించేందుకు సుదీర్ఘ సమైక్య పోరాటాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సదస్సులో సంఘం అఖిల భారత అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు కాంతి గంగూలీ, మురళీధరన్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ కెవికె రావు, వ్యవస్థాపక అధ్యక్షులు కె నాగేందర్, టస్ప్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇమ్మత్ ఖాన్, ఇక్రిశాట్ శాస్త్రవేత్త జానీ, ఎన్‌పిఆర్‌డి అధ్యక్షులు కె వెంకట్ ప్రసంగించారు.

పోరాటాలతోనే హక్కులు సాధ్యం
ప్రారంభ సభలో ఎన్‌పిఆర్‌డి అధ్యక్షులు కాంతి గంగూలీ

హైదరాబాద్‌కు సమీపంలోగల దేశ్‌ముఖ్‌లోని డాక్టర్ మారుతీరావు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఎన్‌పిఆర్‌డి అఖిల భారత మహాసభ ప్రారంభమైంది. సభ ప్రారంభ సూచికగా పతాకాన్ని ఎన్‌పిఆర్‌డి అఖిల భారత అధ్యక్షులు, బెంగాల్ మాజీ విద్యా శాఖ మంత్రి కాంతి గంగూలీ ఎగురవేశారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమన్నారు. ప్రయివేటు రంగ సంస్థల్లోనూ వికలాంగులకు కచ్చితంగా ఉద్యోగాలివ్వాలనే నిబంధన తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులపై కొనసాగుతున్న లైంగిక వేధింపులు, అణచివేతపై ఇతర సంఘాలతో కలిసి ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పింఛను పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలోనే మోడీ మెడలు వంచిన రైతాంగ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జాతీయ స్థాయిలో పోరాటాలకు మహాసభలో రూపకల్పన చేయాలన్నారు. గణతంత్ర దినోత్సం రోజు నిర్వహించబోయే చలో ఢిల్లీ పోరాటంలో పాల్గొనాలని కోరరారు. అధ్యక్ష వర్గంగా ఎన్‌పిఆర్‌డి ఉపాధ్యక్షులు ఝాన్సీ, మోహనన్, ప్రధాన కార్యదర్శి మురళీధరన్, అడివయ్య వ్యవహరించారు.

చలపతిరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

కైకాల, చలపతిరావు కుటుంబాలకు చంద్రబాబు, కాసాని పరామర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇటీవల మరణించిన సినీనటులు కైకాల సత్యనారాయణ, తమ్మారెడ్డి చలపతిరావు కుటుంబ సభ్యులను టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయా ప్రాంతాల్లో ఉన్న వారి ఇళ్లకు మంగళవారం వెళ్లారు. ఈ సందర్భంగా ఇరువురి సినీనటుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రెండు రోజుల్లో ఇద్దరు ప్రముఖ నటులను కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ కంభంపాటి రామ్మోహన్‌రావు, నాయకులు అట్లూరి సుబ్బారావు పాల్గొన్నారు.

టిక్కెట్ లేని 67,879 మందిపై కేసులు

రైల్వేకు నవంబరులోనే రూ.4.19 కోట్లు రాబడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ డివిజన్‌లో నవంబరు నెలలోనే టిక్కెట్ లేకుండా రైళ్లలో ప్రయాణిస్తున్న 67,879 మందిపై కేసులు నమోదు చేసి, రూ.4.19కోట్లు ఆదాయం రాబట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఆదాయం రాబట్టిన చెకింగ్ సిబ్బందికి మంగళవారం విజయవాడ రైల్వే డివిజన్ ఆఫీసులో. ఐఆర్‌టిఎస్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరు రాంబాబు, నార్త్ ఎసిఎం వి.రవివర్మ మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు.

వాటా నిధులు రూ.24,666 కోట్లు

- డిసెంబర్ వరకు లెక్కలు ఖరారు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-అమరావతి

పలు రకాల కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇప్పటివరకు రూ.24,666 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. మొత్తం ఆరు రకాల పన్నుల ద్వారా ఈ నిధులు వచ్చినట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా అత్యధికంగా సిజిఎస్‌టి ద్వారా డిసెంబర్ వరకు రూ.8,527 కోట్లు చేతికందింది. ఆదాయపు పన్ను ద్వారా రూ.7,190 కోట్లు, కార్పొరేషన్ టాక్స్ రూపేణా రూ.7,445 కోట్లు వచ్చాయి. మిగిలిన విభాగాల్లో మరికొంత నిధులు వచ్చినట్లు తేలింది.

రాష్ట్రానికి వచ్చిన వాటా నిధుల వివరాలు (రూ. కోట్లలో)

పన్ను విభాగం	డిసెంబర్‌లో	మొత్తం
కార్పొరేషన్ టాక్స్	737	7,445
ఆదాయపు పన్ను	712	7,190
సిజిఎస్‌టి	775	8,527
కస్టమ్స్	102	1,126
యూనియన్ ఎక్సయిజ్	32	351
సర్వీస్ టాక్స్	2	27

సర్కారు అణచివేతపై పోరుకు ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజల గురించి ఏవరూ ఆలోచించడం లేదన్నారు. ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, రైతు, మహిళా సంఘాలను సమస్యలు చెప్పుకోనివ్వకుండా పోలీసులతో అణచివేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారందరూ రాజ్యాంగ రక్షణకోసం పోరాడారని చెప్పారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో పాటు వ్యవస్థలపై కూడా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. పోలీస్, సిఐడి విభాగాలు అధికార పార్టీకి అనుబంధ సంస్థలుగా పనిచేస్తున్నాయని విమర్శించారు. జనసేన నాయకులు కందుల దుర్గేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ దుందుడుకు విధానాలకు ప్రతిపక్షాలు చెక్‌పెట్టకపోతే ప్రజలే నష్టపోతారని చెప్పారు. పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యహింస, నియంత్రత్వంతో ప్రజల్ని భయపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు..జైభీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాధితులైన ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రధాన సమస్యలను పాలకులు పక్కన పెట్టి ఇతర అంశాలను ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. భారత న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు జరిగే సమయంలో రాష్ట్రపతి పాలన విధించాలని, లేదంటే నామినేషన్లు వేసే పరిస్థితి కూడా ఉండదన్నారు. ఇండియన్ యూనియన్ ముస్లి లీగ్ అధ్యక్షులు బషీర్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఎక్కువగా ముస్లింలే కష్టాలకు గురవుతున్నారన్నారు. ఆప్ నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ కోడికత్తితో జగన్‌పై దాడి చేసిన వ్యక్తికి రాని బెయిల్ ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ రాజకీయంగా పోరాడుతూ, సామాజిక అంశాలపై ఉద్యమిస్తేనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమన్నారు. .ఈ సమావేశంలో నవతరం పార్టీ నాయకులు రావి సుబ్రహ్మణ్యం, దళిత జెఎసి అధ్యక్షులు బాలకోటయ్య, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకురాలు అక్కినేని వనజ, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి షుబ్లీ, సీనియర్ జర్నలిస్టు చెవుల కృష్ణాంజనేయులు, బిసి సంఘం నాయకురాలు నూకాలమ్మ, దళిత మేథావి సంఘం నేత వినయ్ కుమార్ ప్రసంగించారు.

ప్రభుత్వరంగమే ప్రత్యామ్నాయం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన స్కూల్ క్వాలిటీ ఇండెక్స్‌లో కేరళ మొదటిస్థానంలో ఉందని తెలిపారు. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి ముందు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పరిస్థితి మారిందని చెప్పారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఉన్నత విద్యను సైతం మెరుగ్గా తీర్చిదిద్దాలని నిర్ణయించామని చెప్పారు. దీనిలో భాగంగా యూనివర్శిటీల్లో సదుపాయాలు, అకడమిక్ విధానాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. ప్రపంచస్థాయి నైపుణ్యతలను సాధించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ సాగుతోందన్నారు. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో కేరళ వైద్య ఆరోగ్య రంగ విశిష్టత దేశ వ్యాప్తంగా తెలిసిందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి జిల్లా స్థాయి ఆసుపత్రుల వరకు మౌలిక వసతులను పూర్తిస్థాయిలో మెరుగుపర్చామని చెప్పారు. . దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తుండగా, 'కేరళలో ఒక్క పిఎస్‌యు కూడా ప్రయివేటు పరం కావడమో... మూత వేయడమో జరగలేదు' అని ఆయన చెప్పారు. అటువంటి సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ రంగంలోనే నడిచేలా చర్యలు తీసుకుందని చెప్పారు. దీనికోసం కార్పొరేట్ సంస్థలతో పోటీపడి వేలం ప్రక్రియలో కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. హిందుస్థాన్ న్యూస్ ప్రింట్, బిహెచ్‌ఇఎల్ యూనిట్‌తో పాటు మరో ఒకటి రెండు సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని విజయవంతంగా నిర్వహిస్తున్న తీరును వివరించారు.

కేంద్రం దాడి ఇలా...

బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఫెడరల్ వ్యవస్థ మీద, రాష్ట్రాల హక్కుల మీద పెద్దఎత్తున దాడికి దిగుతోందని, గవర్నర్లను ఆయుధాలుగా మార్చుకుంటోందని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించిన తీరును ప్రస్తావించారు. రాష్ట్రాలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులనూ ఇవ్వకుండా ఆర్థికంగా ఇబ్బందులు సృష్టిస్తోందని పేర్కొన్నారు. కేరళకు చట్ట ప్రకారం రావాల్సిన రూ.30 వేలకోట్లకు కోత పెట్టిందని పేర్కొన్నారు. జిఎస్‌టి పరిహారం పదివేలకోట్లు, రెవెన్యూలోటు రూ.6770 కోట్లు, పన్నుల్లో వాటాను 2.5 శాతం నుండి 1.5 శాతానికి కుదించారని, దీనివల్ల రూ.12,500 కోట్లు నష్టపోయామని తెలిపారు. రాష్ట్రాల పరిధిలోకి వచ్చే వ్యవసాయంమీద కేంద్రం చట్టాలు చేయడం, సహకార వ్యవస్థలో జోక్యంచేసుకుని కేంద్ర స్థాయిలో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయడం, దానికి హోమ్‌శాఖ మంత్రిని ఇన్‌ఛార్జిగా పెట్టడం వంటి చర్యల ఉద్దేశమేమిటో అర్థం చేసుకోవచ్చని చెప్పారు.

భార్య,పిల్లలతో నారాయణ (ఫైల్)

అమెరికాలో పాలపర్రు వాసి మృతి

- భర్త గల్లంతు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన దంపతులు అమెరికాలోని ఫినిక్స్ ప్రాంతంలో విహార యాత్రకు వెళ్లి గల్లంతయ్యారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత దంపతులు ఉద్యోగరీత్యా ఐదేళ్ల కిందట అమెరికా వెళ్లి అరిజోనా ప్రాంతంలో నివసిస్తున్నారు. తమ పిల్లలతో కలిసి సోమవారం ఫినిక్స్ ప్రాంతంలో విహారయాత్రకు వెళ్లారు. సరస్సు ప్రాంతాన్ని దాటుతున్న సమయంలో గల్లంతయ్యారు. హరితను గుర్తించిన స్థానిక అధికారులు సిపిఆర్ చేసి బతికించేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. నారాయణ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సమాచారాన్ని మంగళవారం పాలపర్రులోని నారాయణ తల్లిదండ్రులకు చేరవేశారు. విహారయాత్రకు వెళ్తున్నట్టు కొడుకు, కోడలు తమతో మాట్లాడారని నారాయణ తల్లిదండ్రులు తెలిపారు. నారాయణ, హరితకు ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఏడాది జూన్‌లో కుటుంబంతో కలిసి నారాయణ స్వగ్రామం పాలపర్రు వచ్చారు. కొద్ది రోజులు ఆనందంగా గడిపి వెళ్లిన వారు ఇంతలోనే ఈ ప్రమాదానికి గురికావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఫేసియల్ అటెండెన్స్‌పై ఉద్యోగ సంఘాలతో చర్చించాలి

- బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయం నుంచి రాష్ట్ర సచివాలయం వరకు ఉద్యోగులందరికీ ఫేసియల్ అటెండెన్స్ ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఆహ్వానిస్తూనే, ఈ నిర్ణయం తీసుకునేముందు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఉంటే బాగుండేదని ఎపి అమరావతి జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, వైవి రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫేసియల్ అటెండెన్స్ వల్ల ఫీల్డ్ స్టాఫ్ తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. తక్షణమే ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఫీల్డ్ స్టాఫ్‌ను ఫేసియల్ అటెండెన్స్ నుంచి మినహాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వాక్‌స్వాతంత్ర్యంపై టిడిపి మొసలికన్నీరు

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలనే తపనతో కొంతమంది వ్యక్తులు విజయవాడలో నాలుగు గోడల మధ్య కూర్చొని రాష్ట్రంలో వాక్‌స్వాతంత్ర్యం లేదని, ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందని మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. వాక్‌స్వాతంత్ర్యం లేకపోతే మూడున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వంపై బరితెగించి మాట్లాడేవారా? వారంవారం ప్రభుత్వాన్ని తిట్టేందుకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎక్కడ అడ్డుకుందో చెప్పాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మీద ప్రజల్లో అంత వ్యతిరేకత వుంటే విడివిడిగా ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు.

టిడిపి నిర్వాకం వల్లే రాష్ట్రానికి కష్టాలు : బుగ్గన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్లే రాష్ట్రానికి సమస్యలు ఎదురవుతున్నాయని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర అప్పులు, ఆర్థిక నిర్వహణపై తెలుగుదేశం పార్టీ పూటకోమాట మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై 25 ఏళ్ల అనుభవంతో యనమల అన్నీ అసత్యాలు చెబుతుంటే, 40 ఏళ్ల అనుభవం అంటూ చంద్రబాబునాయుడు జోస్యం చెబుతున్నారని అన్నారు. తెలుగుదేశం తన ఐదేళ్ల వ్యవధి ముగిసేనాటికి రాష్ట్ర అప్పు రూ.2,69,462 కోట్లు అయితే, 2022 నాటికి రూ.3,82,165 కోట్లుగా వుందని తెలిపారు. 2019తో పోల్చితే తమ ప్రభుత్వ హయాంలో అప్పు 42 శాతం మాత్రమే పెరిగిందన్నారు. తమ ప్రభుత్వం రికార్డుస్థాయిలో రూ.1,85,000 కోట్లను నేరుగా పేదల ఖాతాల్లోకి పంపి పారదర్శకంగా నిలిచిందని అన్నారు.

పత్తికోత ప్రయోగాలపై ప్రభుత్వ జోక్యం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లాలో పత్తి పంటకోత ప్రయోగాలు రెవెన్యూ, వ్యవసాయశాఖ చేయాలని, అప్పుడే నిష్పక్షపాతంగా పంటకోత ప్రయోగం జరిగేందుకు అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి మంగళవారం వ్యవసాయశాఖ కమిషనర్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో 2022-23 ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయశాఖ వేర్వేరు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కేటాయించిందని తెలిపారు. అనంతపురం జిల్లాలో రిలయన్స్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఏడాది కర్నూలు, నంధ్యాల, అనంతపురం జిల్లాల్లో పత్తి తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. తాడిపత్రి మండలం చిన్న పడమరలో వ్యవసాయశాఖ అధికారులతో నిమిత్తం లేకుండా రిలయన్స్ కంపెనీ పంటకోత ప్రయోగాలు చేస్తోందని పేర్కొన్నారు. పనికిరాని గొగ్గిపత్తిని కూడా దిగుబడి అయిన పత్తిగా రిలయన్స్ అధికారులు లెక్క వేస్తున్నారని వివరించారు. రైతులకు ఎక్కువ దిగుబడి వచ్చినట్లు చూపించి బీమా పరిహారం నిరాకరించేందుకు అవసరమైన భూమికను తయారుచేసి రైతులకు నష్టం చేస్తున్నారని వివరించారు. దీనిపై జోక్యం చేసుకుని పంటకోత ప్రయోగంలో రిలయన్స్ కంపెనీ సిబ్బంది ప్రమేయం లేకుండా వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులతో పంట కోత ప్రయోగం చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చట్ట ప్రకారమే షాపుల కేటాయింపు

- హైకోర్టులో శ్రీశైలం ఇఒ

ప్రజాశక్తి-అమరావతి

శ్రీశైలం లలితాంబిక వ్యాపార సముదాయంలో షాపుల కేటాయింపులు చట్ట ప్రకారమే జరిగాయని, హైకోర్టు గత ఉత్తర్వులను ఉల్లంఘించలేదని ఆలయ ఇఒ లవన్న హైకోర్టుకు తెలిపారు. ఈ మేరకు ఇఒ లాయర్ అశోక్ రామ్ కోర్టుకు నివేదించారు. షాపుల కేటాయింపుపై రిట్లు వేసిన పిటిషనర్లు షాపుల వేలంలో పాల్గొనలేదన్నారు. వారు వినతిపత్రాలిస్తే, మరో చోట షాపులు కేటాయించేందుకు ఇఒ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తొలుత పిటిషనర్లు ఎమ్‌డి రఫీ మరో 24 మంది తరపున న్యాయవాది ఎం.విద్యాసాగర్ వాదిస్తూ, హైకోర్టు ఆదేశాల్ని ఇఒ ఖాతరు చేయలేదన్నారు. ఇఒ ఆదేశిస్తేనే పిటిషనర్ల షాపుల్ని కూల్చేశారని చెప్పారు. వాదనల అనంతరం న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ స్పందిస్తూ పిటిషనర్లు షాపుల కోసం ఇఒకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిష్పాక్షికంగా షాపులు కేటాయించాలని ఇఒను ఆదేశించారు. తదుపరి విచారణకు ఇఒకు హాజరు నుంచి మినహాయింపునిచ్చారు.

ఎకరాకు రూ.25 వేల పరిహారం

- తుపాను వల్ల నష్టపోయామన్న పొగాకు రైతులు
- బోర్డు కార్యాలయం వద్ద ధర్నాలో డిమాండ్

ధర్నా చేస్తున్న పొగాకు రైతులు, నాయకులు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుపాన్ కారణంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా చేశారు. ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ తుపాన్ కారణంగా కురిసిన వర్షాల వల్ల కొట్టుడుకు వచ్చిన తోటలు కుళ్లిపోయాయని, తోటలు పీకివేసి మరలా నాట్లు వేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.40 వేలు ఖర్చు చేశారని, పెట్టిన పెట్టుబడి నీటి పాలైందని అన్నారు. మరలా నాట్లు వేయడానికి పెట్టుబడి అవసరం ఉందని తెలిపారు. పూర్తిగా పీకివేసిన పొగాకు తోటలు, ఉరకలేసిన తోటలు పనికిరాకుండా పోయాయన్నారు. దిగుబడి రెండు నుంచి మూడు క్వింటాళు తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పొగాకు బోర్డు ఆదుకోవాల్సి ఉందన్నారు. పంట దెబ్బతిన్న పొగాకు రైతుల పేర్లను వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిగా పీకివేసిన చేలకు ఎకరాకు రూ.25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న చేలకు ఎకరాకు రూ.10 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ ఏడాది ఇచ్చిన రుణాలు రీషెడ్యూల్ చేసి మరలా బ్యారన్‌కు రూ.లక్ష వరకూ వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ పొగాకు సాగు చేసిన రైతుల్లో 70 నుంచి 80 శాతం కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. కౌలు రైతులను గుర్తించి వారికే నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పొగాకు నష్టపరిహారంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పొగాకు బోర్డు ఇన్‌ఛార్జి ఆర్‌ఎం డాక్టర్ ఎం.కృష్ణశ్రీకి వినతిపత్రం అందజేశారు. డిమాండ్లను పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌ఎం హామీ ఇచ్చారు. ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, జాలా అంజయ్య, అబ్బూరి వెంకటేశ్వర్లు, జె.జయంతి బాబు, ఎపి కౌలు రైతు సంఘ జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు

ఇళ్లపట్టాలు, పక్కా గృహాల సాధనకు 'పేదల పాదయాత్ర' ప్రారంభం

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం)

నిరుపేదలకు ఇళ్ల పట్టాలు, పక్కా గృహాల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో 'పేదల పాదయాత్ర'ను మంగళవారం ప్రారంభించారు. అనంతపురం జిల్లా గుత్తిలో ప్రారంభమైన యాత్రను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.ఓబులు ప్రారంభించారు. మిడతూరు, గజరాంపల్లి మీదుగా యాత్ర పామిడికి చేరుకుంది. ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు కొనసాగనుంది. చివరి రోజైన 29న అనంతపురం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నారు. యాత్ర ప్రారంభం సందర్భంగా ఓబులు మాట్లాడుతూ.. పేదల ప్రభుత్వం అంటూ నిత్యం గొప్పలు చెప్పకునే వైసిపి ప్రభుత్వం కనీసం పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. ముడిసరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1.80 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఏ విధంగా సరిపోతాయని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 68 వేల ఇళ్లు మంజూరు గాక ఇందులో ఇప్పటికి నిర్మాణాలు పూర్తయినవి కేవలం 6048 మాత్రమే అని తెలిపారు. అనువుగాని చోట స్థలం ఇవ్వడం, గృహ నిర్మాణానికి సంబంధించిన మడిసరుకుల ధరలు పెరగడం, ప్రభుత్వ మితిమీరిన నిబంధల కారణంగా ఇళ్ల నిర్మాణాలు మందుకు సాగలేదని అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పేదల కోసం సిపిఎం పోరాటం సాగిస్తోందని తెలిపారు. ఈ యాత్రలో వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రజని, ఎంపి అవినాష్‌లపై చర్యలు తీసుకోవాలి

- ఎపి వ్యవసాయ కార్మికసంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం యడవల్లి, కుడికపూడి గ్రామాల్లో దాదాపు 300 దళిత కుటుంబాలకు కో ఆపరేటివ్ సొసైటి పేరుతో ఇచ్చిన 550 ఎకరాల అసైన్డ్ భూములను బినామీ పేర్లతో కాజేసిన మంత్రి విడదల రజని, కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ భూముల్లో మైనింగ్ చేసుకునేందుకు విడుదల రజని, అవినాష్‌రెడ్డి చట్టవిరుద్ధంగా భూములను కాజేసినట్లు హైకోర్టు గుర్తించి నోటీసులను ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని మళ్లీ దళితులైన అసైన్డ్‌దారులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అందరికీ స్మార్ట్ మీటర్లు

(మొదటి పేజీ తరువాయి)

కనెక్షన్లు 18.56 లక్షలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ కనెక్షన్లకు ఐఆర్‌డిఎ మీటర్లు రీడింగ్ తీయాలంటే సిబ్బందిని ఉపయోగించాలని, స్మార్ట్ మీటర్లయితే సిబ్బంది అవసరం ఉండదన్నారు. కేంద్రం నుంచి ఒక్కో మీటర్‌కు రూ.900 గ్రాంట్ రూపంలో వస్తుందని, త్వరితగతిన అమరిస్తే మరో రూ.450 అదనపు గ్రాంట్ వస్తుందన్నారు. మీటర్లతోపాటు అలైడ్ మెటీరియల్‌ను కూడా అందించడం వల్ల ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో ఏడాదికి 12వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వ్యవసాయానికి జరుగుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో అమలు చేసిన స్మార్ట్ మీటర్ల పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో 20శాతం విద్యుత్ ఆదా అయిందని, ప్రభుత్వ సర్వేలో 30శాతం ఆదా అయిందని తేలిందన్నారు. 20శాతం అయితే రూ.1900కోట్లు, 30శాతం ప్రకారం రూ.3వేల కోట్లు ఆదా అవుతాయని చెప్పారు. స్మార్ట్ మీటర్ల పనితీరును సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మజనార్ధన రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎమ్‌డి బి శ్రీధర్, ఇంధన శాఖ డిప్యూటీ కార్యదర్శి బిఎవిపి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

థెరిసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం

మంత్రి సురేష్ కుటుంబానికి సిఎం పరామర్శ

ప్రజాశక్తి- యర్రగొండపాలెం (ప్రకాశం)

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. మంత్రి సురేష్ తల్లి థెరిసమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలోని మంత్రి సురేష్ నివాసానికి ముఖ్యమంత్రి మంగళవారం వచ్చారు. థెరిసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ధైర్యంగా ఉండాలని సురేష్ కుటుంబసభ్యులను సిఎం ఓదార్చారు. సురేష్‌ను పరామర్శించిన వారిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్లమెంట్ సభ్యులు బీద మస్తాన్‌రావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఉన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టం చేయండి

- **సిఎం కు గిడుగు రుద్రరాజు లేఖ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం గడువు 2023 జనవరితో ముగుస్తుండటంతో దీనిని ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టంగా పునరుద్ధరించి అమలు చేయాలని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి మంగళవారం ఆయన లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి పదేళ్ల అమలులో ఉండే విధంగా సబ్‌ప్లాన్ చట్టం రూపొందించిందని తెలిపారు. చట్టం గడువు ముగుస్తుండటం, ప్లాన్ బడ్జెట్‌లో మార్పులు కారణంగా సబ్‌ప్లాన్ చట్టంలోనూ మార్పులు అనివార్యమని తాము భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం స్థానంలో "దళిత గిరిజనుల సమగ్రాభివృద్ధి"- సాధికారికత"ను సాధించేందుకు కాలపరిమితి లేకుండా ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టంగా రూపొందించాలని కోరారు.

యువకుడి దారుణ హత్య

- **తల నరికి మొండెం వేరుచేసిన దుండగులు**

ప్రజాశక్తి:-మదనపల్లె అర్బన్/నిమ్మనపల్లి

అన్నమయ్య జిల్లా మదనపల్లె రూరల్ పరిధిలోని బెంగళూరు రోడ్డులోని ఓ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలోని మామిడి తోపులో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల మేరకు.. నిమ్మనపల్లి మండలం రాచవేటివారిపల్లి పంచాయతీ గుండ్లబురుజు గొల్లపల్లికి చెందిన జంగిటి రమేష్(26)ని గుర్తు తెలియని హంతకులు హత్య చేశారు. మృతుడి తలను శరీరం నుంచి వేరు చేసి హత్యాస్థలం నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ ఏడాది మే 30న గొల్లపల్లి సమీపంలో జరిగిన సుగూరి వెంకటరమణ హత్య కేసులో మృతుడు రెండవ నిందితుడిగా ఉన్నాడు. హంతకుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

బాంబే హైకోర్టులో కొచ్చర్‌కు చుక్కెదురు

ముంబయి : వీడియోకాన్‌కు రుణాల జారీలో క్విడ్‌ప్రోకోకు పాల్పడిన ఐసిఐసిఐ బ్యాంక్ మాజీ చీఫ్ చందా కొచ్చర్, అమె భర్త దీపక్ కొచ్చర్‌లకు బాంబే హైకోర్టులో చుక్కెదురైంది. మనీలాండరింగ్ కేసులో సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని వారు దాఖలైన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ ఎండి, సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్ నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈనెల 23న కొచ్చర్ దంపతులను సిబిఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరికి ప్రత్యేక కోర్టు మూడు రోజుల పాటు రిమాండ్ విధించింది. అదనపు గడువు కోరుతూ సిబిఐ అప్పీల్ చేసింది. దీంతో కొచ్చర్ దంపతులకు 28 వరకు రిమాండ్ పొడిగించింది. బ్యాంకింగ్ నిబంధనలకు విరుద్ధంగా వీడియోకాన్ కంపెనీకి రూ.3,200 కోట్లకుపైగా కొచ్చర్ రుణాలు ఇచ్చారు.

ఉబెర్, ఓలా అథమ పని ప్రదేశాలు

న్యూఢిల్లీ : క్యాబ్ అగ్రిగేటర్ వేదికలు ఓలా, ఉబెర్ సంస్థల్లో పని పద్ధతులు చాలా అథమ స్థాయిలో ఉన్నాయని ఫెయిర్‌వర్క్ ఇండియా రేటింగ్స్ 2022 ఓ రిపోర్టులో తెలిపింది. భారత్‌లోని ఆన్‌లైన సేవల సంస్థల్లోని పని కేంద్రాలపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీతో కలిసి ఈ రిపోర్టును తయారు చేసినట్లు తెలిపింది. ఈ రిపోర్టు ప్రకారం.. అమెజాన్ ఫ్లెక్స్, డూంజో, ఓలా, ఫార్మ్‌ఈజీ, ఉబెర్ సంస్థలు 10 పాయింట్లకు గాను జీరో స్కోర్‌ను పొందాయి. అర్బన్ కంపెనీ అత్యధికంగా 10 పాయింట్లకు ఏడు పాయింట్లతో మెరుగైన స్థానంలో నిలిచింది. తర్వాత స్థానాల్లో బిగ్ బాస్కెట్, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, జొమాటో మెరుగైన పని ప్రదేశాలుగా ఉన్నాయి.

అంతా రహస్యమే!

- నలుగురు కార్మికుల మృతిపై సమాచారం ఇవ్వని 'లారస్' యాజమాన్యం
- మీడియా ద్వారా తెలుసుకొని కెజిహెచ్‌కు చేరుకున్న మృతుల కుటుంబసభ్యులు
- సిఐటియు ఆందోళనతో కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకూ పరిహారం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకారం

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

పరవాడ ఫార్మా సిటీలోని లారస్ ల్యాబ్‌లో సోమవారం జరిగిన ప్రమాదంపై యాజమాన్యం తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రమాదం జరిగినా యాజమాన్యం నుంచి తమకెటువంటి సమాచారమూ రాలేదని మృతుల కుటుంబ సభ్యులు వాపోయారు. మూడో యూనిట్‌లో జరిగిన ఈ ప్రమాదంలో పోల్చుకోలేని స్థితిలో మృతదేహాలు ఉన్నాయి. యాజమాన్యం మాత్రం గాయపడిన ఐదుగురూ ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ముందు ప్రచారం చేసింది. నలుగురి మృతదేహాలను విశాఖ కెజిహెచ్‌కు తీసుకొస్తున్న విషయం దాచిపెట్టింది. ప్రమాద ఘటనపై కార్మికుల్లో వ్యక్తమైన ఆందోళన తీవ్రతను తగ్గించేందుకు ఎవరికీ ఏమీకాలేదని చెప్పడానికి తీవ్ర ప్రయత్నాలు చేసింది. కార్మికుల మృతదేహాలను నాలుగు గంటల తర్వాత పోస్టుమార్టానికి తరలించింది. దీనిపై మృతుల కుటుంబసభ్యులకుగానీ, తోటి కార్మికులకుగానీ యాజమాన్యం ఎటువంటి సమాచారమూ ఇవ్వలేదు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం విశాఖ కెజిహెచ్‌లోని పోస్టుమార్టం గది వద్దకు చేరుకున్నారు. ఈ ప్రమాదంపై మాట్లాడ్డానికి యాజమాన్య ప్రతినిధులు నిరాకరించారు.

బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చాల్సిన యాజమాన్య ప్రతినిధులు, అత్యంత నాటకీయంగా వ్యవహరించారు. వీలైనంత తొందరగా పోస్టుమార్టం పూర్తి చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించడానికి ప్రయత్నించారు. తమకు అనుకూలంగా మాట్లాడే వ్యక్తులను, పెద్దలుగా చలామణి అవుతున్న కొందరిని వెంటబెట్టుకొచ్చి బాధిత కుటుంబాలతో వేర్వేరుగా పరిహారంపై యాజమాన్యం మంతనాలు నడిపింది. బాధిత కుటుంబాలందరినీ కలవనీయకుండా విడివిడిగా వారిని దూరంగా తీసుకెళ్లి పరిహారం విషయం మాట్లాడింది. మృతి చెందిన నలుగురు కార్మికుల్లో ఇద్దరు పర్మినెంట్ కార్మికులు, ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. పర్మినెంట్ కార్మికుల కుటుంబానికి రూ.70 లక్షల చొప్పున చెల్లించడానికి ముందుకొచ్చిన యాజమాన్యం, కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలను పట్టించుకోలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన విశాఖపట్నం జిల్లా సిఐటియు కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, అనకాపల్లి జిల్లా సిఐటియు కోశాధికారి వివి.శ్రీనివాసరావు, ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జి.అప్పలరాజు తదితరులు బాధిత కుటుంబాలతో కలిసి ఆందోళన చేపట్టారు.

పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులన్న తేడా లేకుండా మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో, పర్మినెంట్ కార్మికులకు రూ.70 లక్షలు, కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు రూ.42 లక్షలు చొప్పున పరిహారం చెల్లించడానికి యాజమాన్య ప్రతినిధులు లిఖితపూర్వకంగా అంగీకరించారు. అర్హతను బట్టి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుందని గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

మేమెలా బతకాలి?

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వేర్వేరు కుటుంబాలకు చెందిన నలుగురు కార్మికులు చనిపోవడంతో ఆ కుటుంబాలన్నీ తామెలా బతకాలంటూ పోస్టుమార్టం గది వద్ద రోదించాయి. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరుకు చెందిన బి.రాంబాబు (32)కు ఎనిమిదేళ్ల అబ్బాయి ఉన్నాడు. గుంటూరుకు చెందిన తలసిల రాజేష్‌బాబు (36) ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం చౌడవాడకు చెందిన రాపేటి రామకృష్ణకు సత్యవతితో ఆరు నెలల క్రితమే వివాహమైంది. ఇదే జిల్లా చోడవరం మండలం బెన్నవోలుకు చెందిన మజ్జి వెంకటరావు భార్య దేవి నాలుగు నెలల గర్భిణి. ఈ పేద కుటుంబాలన్నీ లారస్ యాజమాన్యం తమ కుటుంబ పెద్ద దిక్కును పొట్టన పెట్టుకుందని వాపోయాయి.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సిఐటియు

నలుగురు కార్మికుల మృతికి కారణమైన లారస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిఐటియు విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ఆడిట్ నిర్వహించి కార్మికుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరుకు చెందిన మృతుడు బి రాంబాబు భార్య, ఎనిమిదేళ్ల కుమారుడు, కెజిహెచ్ వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుమల

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకూ ఆలయ శుద్ధి జరిగింది. అనంతరం సర్వదర్శనానికి అనుమతించారు. వచ్చే నెల రెండో తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమంజనం కార్యక్రమాన్ని టిటిడి నిర్వహించింది. ఏడాదిలో నాలుగుసార్లు ఆలయ శుద్ధి చేపట్టడం ఆనవాయితీ వస్తోందని ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తొమ్మిది కౌంటర్లలో జనవరి రెండు నుంచి 11 వరకు వైకుంఠ ద్వార దర్శన టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. రోజుకు 50వేల టికెట్ల చొప్పున సర్వదర్శనం టైం స్లాట్ టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఐదు లక్షల టికెట్లు పూర్తయ్యే వరకు జారీ కొనసాగుతుందని తెలిపారు.

కార్యాలయాలకు జియో ట్యాగింగ్

- **ఫేషియల్ హాజరుకోసం ప్రభుత్వ నిర్ణయం**

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఉద్యోగుల ఫేషియల్ హాజరు లో అవకతవకలు జరగకుండా చూసేందుకుగాను కార్యాలయాలకు జియో టాగింగ్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సచివాలయం, శాకాధిపతుల కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లలో జనవరి ఒకటవ తేది నుండి ఈ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని ముందుగా శాఖాధిపతుల కార్యాలయాలకు సంబంధించి జియో టాగింగ్ చేయాలని, పూర్తి స్థాయి లాటిట్యూడ్, లాంగిట్యూడ్‌లను కూడా స్పష్టం చేయాలని నిర్దేశించింది. దీనివల్ల హాజరు వివరాలు కార్యాలయాల నుంచే వస్తున్నాయా లేదా అన్నది విస్పష్టంగా తెలుసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఉద్యోగులు హాజరు నమోదు చేసే ప్రక్రియలో నిర్దిష్ట ప్రమాణాలను అమలు చేసేందుగాను ఈ విధానం తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఇదే సమయంలో ఫేసియల్ ఆధారిత హాజరు నమోదును పర్యవేక్షించేం దుకుగాను నోడల్ అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది . శాఖల్లో మిడ్ లెవల్ ఆఫీసర్స్ స్థాయికి తగ్గకుండా ఉండే వారిని నోడల్ అధికారులుగా నియమించాలని నిర్దేశించింది. మొత్తం ప్రక్రియకు సంబంధించి సాంకేతిక పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిర్దిష్ట మయంలోగా చర్యలు తీసుకోవాలని సాంకేతిక శాఖను కూడా ప్రభుత్వం ఆదేశించింది.

మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ఆర్థిక సహకారంతో తయారుచేసిన ఉచిత మెయిన్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల మెటీరియల్‌ని మంగళవారం కలెక్టర్ విజయకృష్ణన్ ఆవిష్కరించారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందుకు ముందుకు రావడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించేలా ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రూ. రెండు లక్షలు విలువైన మెటీరియల్‌ని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు, సైన్స్ అధికారులు సాదిక్ మహమ్మద్, పవని భాను చంద్రమూర్తి, శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత మెయిన్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎమ్మెల్యే కరణం బలరాం

ధర్మాన నేతృత్వంలోని అసైన్‌మెంట్ కమిటీని రద్దు చేయండి

- **సిఎం జగన్‌కు కెవిపిఎస్ లేఖ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దళితుల భూములను అనర్హులకు కట్టబెట్టేందుకు డిప్యూటీ సిఎం ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన అసైన్డ్ కమిటీని రద్దు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి లేఖ రాశారు. కోనేరు రంగారావు సిఫార్సుల ప్రకారం భూమి లేని ప్రతి కుటుంబానికి భూమిని పంచాలని, పేదల సాగులోని భూములకు నివాస స్థలాలకు పట్టాలిచ్చి హక్కులు కల్పించాలని కోరారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను 9/77 చట్ట ప్రకారం ఆక్రమణ దారుల నుంచి తీసుకుని తిరిగి పేదలకివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే అన్ని స్థాయిల్లో అసైన్‌మెంట్ కమిటీలు పునరుద్ధరించి భూ పంపిణీ చేపట్టాలని పేర్కొన్నారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బలవంతపు భూ సేకరణ ఆపాలని కోరారు, 2013 భూ సేకరణ, పునరావాస చట్ట ప్రకారం రైతుల నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న భూములకు నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

పింఛన్లు నిలిపేయడం తగదు: ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం లక్షలాదిమంది పెన్షన్‌లను నిలిపివేయడం తగదని, తక్షణం అర్హులనుండి అభ్యంతరాలను తీసుకొని పెన్షన్‌లను పునరుద్ధరించాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవిలు పెన్షన్‌ల కుదింపు చర్యలను ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ మీటర్లు వున్నాయని, భూములున్నాయని, ఆదాయపు పన్నును కడుతున్నారనే నెపంతో చాలా మంది అర్హుల పెన్షన్‌లను ప్రభుత్వం తొలగించడం సరైందికాదన్నారు. అకారణంగా తొలగించిన వారి అభ్యంతరాలను తక్షణమే పరిశీలించి, ఈ నెలలోనే తిరిగి పెన్షన్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. టార్గెట్‌లు పెట్టుకొని అర్హుల పెన్షన్‌లనుకూడా తగ్గించడం అన్యాయమని పేర్కొన్నారు. పెన్షన్‌ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారికి కొత్తగా మంజూరు చేయకపోగా ఇప్పటిదాకా లబ్దిపొందుతున్న వారి పెన్షన్‌లను ఉద్దేశ్యపూరితంగానే నిలిపివేస్తున్నారని, ఇది ఏ మాత్రం సబబుకాదని తెలిపారు. అర్హులైన ఒంటరి మహిళలు, వికలాంగులు, వద్ధులు పెన్షన్‌లను తక్షణం పునరుద్ధరించాలని డిమాం డ్ చేశారు. అలాగే మహిళలకు 50ఏళ్లకు, ఒంటరి మహిళలకు కనీసవయస్సును 20ఏళ్లుగా పెన్షన్‌లకు వయోపరిమితిని నిర్ధేశించాలని డిమాండ్ చేశారు.

కాజలో జ్యుడీషియల్ అకాడమి

- **30న ప్రారంభించనున్న సిజెఐ**

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ గ్రామంలో ఎపి జ్యుడీషియల్ అకాడమిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు ఐదు లక్షల చదరపు అడుగుల సముదాయంలో ఐదంతస్తుల భవనాన్ని ఐదేళ్లపాటు లీజుకు తీసుకున్నారు. జ్యుడీషియల్ అకాడమి భవనంలో జరిగే శిక్షణకు సంబంధించి మౌలిక సదుపాయల కల్పన చురుగ్గా జరుగుతోంది. ఈ నెల 30న జ్యుడీషియల్ అకాడమి భవనాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ప్రారంభించనున్నారు.

న్యాయ రాజధాని ఏర్పాటులో భాగంగా రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమిని కర్నూలులో ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను హైకోర్టు అంగీకరించలేదు. హైకోర్టును కర్నూలుకు మార్చే యోచన లేదని ఇటీవల సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేసిన నేపథ్యంలో కాజలో జ్యుడీషియల్ అకాడమి ఏర్పాటుకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఆరు నెలల క్రితమే కాజా గ్రామంలో ఈ అకాడమి భవనాన్ని హైకోర్టు అధికారులు ఎంపిక చేశారు. జ్యుడీషియల్ అకాడమి భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమి డైరక్టర్ ఎ.హరిహరనాథశర్మ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, వివిధశాఖల అధికారులు మంగళవారం పరిశీలించారు. అకాడమి భవనాన్ని ప్రారంభించిన ప్రారంభం తరువాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించే న్యాయాధికారుల సదస్సులో పాల్గొననున్నారు.

తిరుపతి చేరుకున్న సిజెఐ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్ మంగళవారం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు రేణిగుంట విమానా శ్రయంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నేరుగా తిరుమలకు చేరుకున్నారు. బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. సిజెఐకి స్వాగతం పలికిన వారిలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఎపి హైకోర్టు లక్ష్మణరావు, ఉమ్మడి జిల్లా జడ్జి భీమారావు, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి, జెసి బాలాజీ, మూడో అడిషనల్ జిల్లా జడ్జి వీర్రాజు, ప్రోటోకాల్ మెజిస్ట్రేట్ కోటేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్‌డిఒ రామారావు, అడిషనల్ ఎస్‌పి కులశేఖర్, జిల్లా బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దినకర్ ఉన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.1/VMC/DB/2022-23, Dt.27-12-2022

1 GGMP works in Circle-1 area (32 works) Est.Rs.569.25 Lakhs(3 Days)

Download/Receipt of tenders for S.L.No.1 28-12-2022 to 31-12-2022

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.

For COMMISSIONER

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

చల్లపల్లి బ్రాంచి : చల్లపల్లి, కృష్ణా జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చల్లపల్లి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ డి.ఎస్. ఇండస్ట్రీస్, ప్రొ॥ దాసరి స్వప్న,** డి.నెం. 12-12, కొత్తపేట, అవనిగడ్డ, కృష్ణా జిల్లా, ఎపి - 521121. **2) శ్రీమతి దాసరి స్వప్న,** భర్త : దాసరి శ్రీనివాసరావు, డి.నెం. 10-127/2, మెయిన్ రోడ్డు, చల్లపల్లి, కృష్ణా జిల్లా, ఎపి - 521126. **3) శ్రీమతి సామ గంగాభవాని,** భర్త : మనోజ్ కుమార్, డి.నెం. 4-103, చల్లపల్లి, కృష్ణా జిల్లా, ఎపి - 521126 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 15,53,644.89/- (అక్షరాలా పదిహేను లక్షల యాభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 19-09-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 23-12-2022** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 15,53,644.89/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

విజయవాడ, పటమట, వార్డు నెం. 59, డి.నెం. 59ఎ-21/5-11, ఆర్.ఎస్.నెం. 165/1 వద్ద మొత్తం 462.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని అవిభక్త జాయింట్ వాటా 33.03 చ॥గ॥లలో 680 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గుమ్మడి బిల్డింగ్స్ నందు 3వ అంతస్తునందు ఫ్లాట్ నెం. టి3. **హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. టి-1

తేది : 23-12-2022 **సం/- అధీకృత అధికారి,**
స్థలం : చల్లపల్లి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పోరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015.

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం- IV **స్వాధీనత నోటీసు** (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, కింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) కంపెనీ యొక్క అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేయబడింది. రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కింద సంతకం చేసిన వ్యక్తి తనకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని రూల్ 8తో చదువుతూ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002,లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సురక్షితమైన ఆస్తులను రిడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ చార్జ్‌కి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) యొక్క పేర్లు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనత యొక్క తేది
1	**1) శ్రీ. వసీమ్ మహమ్మద్ అబ్దుల్, తండ్రి. ఎమ్ ఎ నజీర్ (రుణగ్రహీత) 2. శ్రీమతి. నాస్రీన్ బేగం, భర్త. వసీం మహమ్మద్ అబ్దుల్ (సహ రుణగ్రహీత)** ఎల్ఎఎన్ నెం. AP/HDB/HYDB/A000000409 & AP/HDB/ECIL/A000000093 రూ. 31,98,657/- (ముప్పై ఒక లక్షా తొంభై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: హౌ.నం.11-3-354/13, షబాష్‌గూడ, పార్శిగుట్ట సికింద్రాబాద్, తెలంగాణ-500061.	26.08.2022 మరియు రూ॥ 31,98,657/- 17.08.2022 నాటికి దానిపై వడ్డీ తో సహా.	24.12.2022
	(స్థిరాస్తి) సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొంటపాడు ఉపజిల్లా పరిధిలోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిమితులలో టౌన్ సర్వే కాని గోరంట్ల గ్రామం డో.నం.476, ఎసి.10-06 సెంట్లు. అందులో ఎసి.1-50 సెంట్లు అందులో ప్లాన్ ద్వారా ప్లాట్లుగా విభజించిన బేరింగ్ ప్లాట్ నం.ఎ-727, విస్తీర్ణం 200 చ.గజాలు. సైట్ ఉన్న క్రింది విధంమైన హద్దులు: తూర్పు: డో.నం.497కి చెందిన సైట్: 33'-4", దక్షిణం: ప్లాట్ నం. ఎ-726 యొక్క సైట్: 54'-0", పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు: 331'-4", ఉత్తరం: ప్లాట్ నం.728 యొక్క సైట్: 54'-0".		

తేది: 28.12.2022, ప్రదేశం: విజయవాడ. **శ్రీ.ఎమ్. రామ కృష్ణ మూర్తి (అధీకృత అధికారి), హిందుజా హైసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

పబ్లిక్ నోటీసు

ICICI Bank | బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు 560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నెం./చిరునామా	తనఖా పెట్టిన/ చర్య తీసుకోబోయే స్థిరాస్థి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది:
1.	ఇమ్మనేని రమేష్‌బాబు/ ఇమ్మనేని కుసుమ కుమారి/ LBVJW00004906302/ LBVJW00004912601/ LBVJW00005298742/ డో. నెం.24-28-12 మూల్యాంకనం నం.16332 మున్సిపల్ వార్డు నం.19 ఆర్.ఎస్.నం.1533 సుందర్ నగర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్.ఎస్.నం.153 4పి విజయవాడ-520003.	కృష్ణాజిల్లా, విజయవాడ, దుర్గాపురం, సుందర్‌నగర్ వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు భవనం బేరింగ్ డో.నం.24-28-12, మూల్యాంకనం నం.16332, సర్వే నం. 153/4పి పరిధిలో 80 చ.గజాలు. లేదా 61.613 చ.మీటర్లు. హద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మీసాల రంగయ్య యొక్క ఆస్తి, పడమర: సగ్గుర్తి కోటయ్య మరియు జిల్లి కోటమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: బోయపాటి నాగభూషణం యొక్క ఆస్తి.	18.10.2022 Rs. 35,94,936.00/-	03.08. 2022

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 28 డిసెంబర్, 2022, **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ. **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

ఇ-వేలం - అమ్మకం నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN: U67100MH2007PLC174759

రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఇహెచ్‌ఎఫ్‌ఎల్/ అసైనర్"గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న ఇఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-396 యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఈ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఆర్‌సి అసైనర్‌కి చేరింది. మరియు సురక్షితమైన రుణదాతగా దాని హక్కులను వినియోగించుకుంటుంది.ఆ ఇఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులను... చట్టం మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది.

15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఒ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం.	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత యొక్క పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్, అకౌంట్ నెం మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	27.12.2022 నాటికి మొత్తం బకాయిలు ఐఎన్‌ఆర్	రిజర్వ్ ధర (ఐఎన్‌ఆర్ లో)	ధరావత్తు (ఇఎమ్‌డి) ఐఎన్‌ఆర్ లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా రకం
1	VJWHL1700 0070	1) శ్రీ. సత్య నారాయణ రాజు తంగెళ్ల ("రుణగ్రహీత") 2) శ్రీమతి. తంగెళ్ల గిరిజ వాణి ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 396	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నరిమన్ పాయింట్ 000405120290 ICIC0000004	Rs. 36,96,505.85	Rs. 66,00,000	Rs. 6,60,000	02.02.2023 At 2:30 pm	భౌతికంగా

తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ జిల్లా, తెనాలి మున్సిపల్ 9వ వార్డు, 2వ బ్లాక్, టి.ఎస్.నం.42 సబ్ డివిజన్ సర్వే నం.42/2 (తేది: 24-04-2017న తెనాలి మున్సిపాలిటీ వద్ద ఆర్.ఓ.సి.నం. 1011/2017/జి2) విస్తీర్ణం 145 చ.గజాలు. లేదా 121-23 చ.మీటర్లు. సైట్‌తో పాటు బేరింగ్ డో.నం. 7-23-, ఫ్లింత్ ఏరియా యొక్క 1000 చ.అడుగులు. షెడ్యూల్ ఆస్తిలో ఆర్.సి.సి. షెడ్ హద్దులు: తూర్పు: అమిన్‌చంద్ షా జైన్ కి అమ్మిన ఆస్తి 48-00 అడుగులు., దక్షిణం: తోటకూర శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి 40.00 అడుగులు., పడమర: మున్సిపల్ రోడ్డు 27.00 అడుగులు., ఉత్తరం: మున్సిపల్ రోడ్డు 30.00 అడుగులు.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్వీజ్ హౌస్, ముంబై
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నంబర్లతో వ్యక్తులను సంప్రదించండి	మహ్మద్ ఆరీఫ్: 8828215470, అజయ్ పి కుమార్: 9867945407
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను (https://auction.edelweissarc.in)

ప్రదేశం : ముంబాయి **సం/- అధీకృత అధికారి**
తేది: 27.12.2022 ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

సంపాదకీయం

ప్రాణాంతక ప్రమాదాలు

ప్రాణాధార మందులు తయారుచేసే ఫార్మా పరిశ్రమలు అక్కడ పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను తోడేసే మృత్యుకుహరాలుగా మారడం దారుణం. యాజమాన్యాల తప్పిదాలు, డెవలపర్‌గా ఉన్న సంస్థ నిర్లక్ష్యం, తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన పలు విభాగాల అధికార యంత్రాంగం వైఫల్యం... వెరసి విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ లారస్ ల్యాబ్స్‌లో తాజా ప్రమాదం నలుగురిని బలిగొనడం, మరొకరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండటం బాధాకరం. ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే... మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించడం, గంభీర ఉపన్యాసాలు చెప్పి చేతులు దులుపుకోవడం ఆయా కంపెనీల యాజమాన్యాలకు, ఉన్నతాధికారులకు, పాలకులకు పరిపాటిగా మారిపోయింది. ఈ ఏడాదిలోనే ఈ ఫార్మాసిటీలో పది ప్రమాదాలు జరిగాయంటేనే నిర్లక్ష్యం ఏ మేరకు మేటలు వేసిందో అర్థం చేసుకోవచ్చు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్‌లో మూడు వేల ఎకరాల్లో ఉన్న ఫార్మా పరిశ్రమల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. పెద్దపెద్ద కొలిమిలతో పనిచేసే పరిశ్రమలకు కూడా... సొంతంగా ఒక్క అగ్ని మాపక వాహనం కూడా లేదంటే భద్రతపై వాటి నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

పరిశ్రమల్లో భారీ ప్రమాదాలను గుర్తు చేసుకుంటేనే మానవ ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో కళ్లకు కడుతుంది. రెండేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుంచి విషవాయువులు లీకై పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది మరణించగా, వందలాదిమంది ఆసుపత్రి పాలైన ఘటనను తలచుకుంటేనే కలవరం కలుగుతుంది. పరవాడ ఫార్మాసిటీ లోనే అజిక బయోఫోర్‌లో ఐదేళ్ల క్రితం నాటి ప్రమాదంలో ఐదుగురు, సాయినార్ ఫార్మాలో గత ఏడాది మరో ఘటనలో ముగ్గురు బలయ్యారు. సీడ్స్ దుస్తుల పరిశ్రమలో విషవాయువులు లీకై 200 మంది మహిళలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పటివరకూ పరవాడ ఫార్మాసిటీ లోని ఔషధ పరిశ్రమల్లో జరిగిన 70 ప్రమాదాల్లో 49 మంది ప్రాణాలు కోల్పోగా, 93 మంది క్షతగాత్రులయ్యారు. ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు సైతం ఈ ప్రమాదాల పట్ల, లీకవుతున్న విషవాయువులు, వ్యర్థజలాల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగులుసైతం విషవాయువులను పీల్చి అనేక జబ్బులకు గురవుతున్నారు.

పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే... ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపు నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విషవాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం... లాంటి చర్యలను డెవలపర్‌గా ఉన్న సంస్థ చేపట్టాలి. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ రసాయనాలను కొంతమేర శుద్ధి చేయకుండానే సమీపంలోని చెరువుల్లోకి, సముద్రంలోకి విడిచిపెట్టడం వల్ల భూగర్భజలాలు విషతుల్యమవుతున్నాయని, అర్ధరాత్రి సమయంలో విషవాయువులను విడిచిపెడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఇప్పటికైనా... ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను కాపాడటం... పరిసర ప్రాంతాల వారికి సైతం కాలుష్యం నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలను పరిశ్రమల యాజమాన్యాలు, సెజ్ డెవలపర్ సంస్థ చేపట్టాలి. చట్టబద్ధంగా, అన్ని ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ప్రభుత్వ అధికారులు తనిఖీ చేసి పర్యవేక్షించాలి. కార్మికుల ప్రాణాలకు, ప్రజల జీవనానికి అవసరమైన పర్యావరణాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

మహనీయుల మాట

మోసం, రాజకీయ బ్లాక్‌మెయిల్, యుద్ధం...ఇవే సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయోగించే అస్త్రాలు. కొద్దిపాటి సామ్రాజ్యవాద దేశాలు వర్ధమాన ప్రపంచం లోని మొత్తం ప్రజలను దోచుకోవడమే సామ్రాజ్యవాదం.

- డేవిడ్ ఎస్. పెనా,
అమెరికా లోని మియామీ డేడ్ కాలేజ్ లైబ్రరీ డైరెక్టర్.

అడవులను అదానీకి కట్టబెడతారా!

విమర్శ

కిల్లో సురేంద్ర

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో అపారమైన సహజ వనరుల నిలయమైన అడవులను అదానీ సంస్థకు, అంతర్జాతీయ బహుళ జాతి కంపెనీలకు అమ్మకానికి పెట్టిన మోడీ, జగన్ ప్రభుత్వాలను తిప్పికొట్టాలని, అడవుల అమ్మకాన్ని నిషేధించాలని ఆదివాసీలు ఆందోళనలు ముమ్మరం చేశారు. చింతపల్లి, కొయ్యూరు మండల పరిధిలో ఎర్రవరం లోని 1200 మెగావాట్ల, అనంతగిరి మండలం పెదకోట లోని 1500 మెగావాట్ల, చిట్టివలస లోని 800 మెగావాట్ల, గుజ్జెలి వద్ద 1400 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్ ప్లాంట్లను అదానీ కంపెనీకి అప్పగించాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం వలన చింతపల్లి, కొయ్యూరు మండల పరిధిలో 4 పంచాయితీలు, 32 గ్రామాలకు చెందిన వెయ్యి కుటుంబాలకు చెందిన 5 వేల మంది గిరిజన ప్రజలు నిర్వాసితులవుతారు. అనంతగిరి మండల పరిధిలోని పెదకోట, క్రివలస, గుజ్జెలి ప్రాంతంలోని మరొక 5 వేల మంది గిరిజన ప్రజలు నిర్వాసితులు అయ్యే ప్రమాదముంది.

ఉపాధి పేరుతో మోసం

జల విద్యుత్ ప్రాజక్టు వల్ల 4800 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది వాస్తవం కాదు. సీలేరు, మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టులో కేవలం 5 వందల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. అందులో స్థానిక గిరిజనులు నామమాత్రమే. ప్రభుత్వ సంస్థ లోనే అంతంతమాత్రపు ఉపాధి ఉన్నప్పుడు ప్రైవేటు అదానీ కంపెనీలో నాణ్యమైన టెక్నికల్ ఉద్యోగాలు పొందగలమా అనేది ప్రశ్న. జోలపుట్ డ్యాం, మాచ్‌ఖండ్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం 1955లో జరిగినప్పుడు సుమారు 250 గ్రామాల ప్రజలు నిర్వాసితులైతే వారిని ఆదుకునేవారే కరవయ్యారు.

ఇప్పుడు మాత్రం కేవలం 10 కుటుంబాలున్న 25 మంది జనాభాగల కొయ్యూరు మండలంలోని చిన్నయ్యకొండ అనే ఊరు మాత్రమే మునుగుతుంది. అందులో కేవలం 22 హెక్టార్ల ప్రైవేటు భూమి నష్టపోతున్నారు. 279 హెక్టార్ల భూమి అవసరం కాగా అందులో 257 హెక్టార్ల అటవీ భూమి ఉంద'ని ప్రభుత్వ సంస్థ ఎన్.ఆర్.ఇ.డి.సి.ఏ.పి చెప్పడం మోసం. అధిక సంఖ్యలో అడవిపై ఆధారపడి జీవిస్తున్న చుట్టుపక్కల నిర్వాసిత గ్రామాల ప్రజల వివరాలను పూర్తిగా దాస్తున్నది.

రాష్ట్ర క్యాబినెట్ సత్య సాయి గ్రీన్ ఎనర్జీని అదానీ కంపెనీకి అప్పగించడంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రాంత సహజ వనరులు ఆదివాసీలకు చెందాలని, ఆదివాసీ ప్రాంతంలో అదానీ ప్రవేటు సంస్థల ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ... చింతపల్లి, జి.కె వీధి, కొయ్యూరు మండలంలో గిరిజన సంఘం నాయకత్వంలో మిగతా గిరిజన సంఘాలు, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో డిసెంబర్ 14న మూడు మండలాల్లో బంద్ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

జల విద్యుత్ ప్రాజక్టు వల్ల 4800 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది వాస్తవం కాదు. సీలేరు, మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టులో కేవలం 5 వందల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. అందులో స్థానిక గిరిజనులు నామమాత్రమే. ప్రభుత్వ సంస్థ లోనే అంతంతమాత్రపు ఉపాధి ఉన్నప్పుడు ప్రైవేటు అదానీ కంపెనీలో నాణ్యమైన టెక్నికల్ ఉద్యోగాలు పొందగలమా అనేది ప్రశ్న. జోలపుట్ డ్యాం, మాచ్‌ఖండ్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం 1955లో జరిగినప్పుడు సుమారు 250 గ్రామాల ప్రజలు నిర్వాసితులైతే వారిని ఆదుకునేవారే కరవయ్యారు.

సహజ వనరులున్నా వెనకబాటే

అడవుల విస్తీర్ణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్రంలోకెల్లా మొదట స్థానంలో ఉంది. అయితే మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. నేటికీ గిరిజన గ్రామాలలో వైద్యం కోసం డోలీ మోతలు కొనసాగిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి లేక మైదాన ప్రాంతంలో వలసలు వెళుతున్నారు. రక్తహీనతతో గిరిజన బాలింతలు, చిన్నపిల్లల మరణాలు సర్వసాధారణంగా ఉన్నాయి. అక్షరాస్యత చాలా తక్కువ. సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ గిరిజన ప్రజలు పేదరికంతో ఉన్నారు. పాడేరు ఏజెన్సీలో సుమారు 5 లక్షల కోట్ల రూపాయల విలువైన 515 మిలియన్ టన్నుల బాక్సైట్ మైనింగ్ వనరులు పుష్కలంగా ఉన్నాయి. చైనా క్లే, గ్రానైట్, లేటరైట్, రంగు రాళ్ళు, క్వార్జ్, లైమ్ స్టోన్ తదితర సహజ వనరులతో లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద నిలయంగా ఉంది.

ప్రపంచంలోనే అత్యంత రుచికరమైన ఆర్గానిక్ కాఫీ పంట పండే దట్టమైన అడవులు, సుగంధ ద్రవ్యాలు, పసుపు, పిప్పళ్లు, అల్లం, మిరియాల పంటలకు అనువైన ప్రాంతం. జీడి, అటవీ ఉత్పత్తులు, వనమూలికలు, రాజ్మా విస్తారంగా దొరికే తూర్పు కనుమల అటవీ ప్రాంతమిది.

ప్రఖ్యాతిగాంచిన టూరిజం ప్రాంతాలైన బొర్రా గుహలు, కె.కె లైన్ ట్రైన్ ప్రయాణం, కటికి జలపాతం, అరకు వ్యాలీ, పద్మాపురం గార్డెన్, ట్రైబల్ మ్యూజియం, తజంగి, వంజంగి అందాలు, రణజిల్లెడ, కొత్తపల్లి, చాపరాయి, పాపికొండలు జలపాతాలు, మరోవైపు సీలేరు, మాచ్‌ఖండ్ విద్యుత్ ప్రాజెక్టులు వున్నాయి. ఇంకోవైపు దేశంలోనే అత్యంత ఎక్కువ మంది గిరిజనులను నిరాశ్రయులను చేసిన పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతం.

ఈ జిల్లాలో గిరిజనులు 82.67 శాతం. రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన ప్రాంత హక్కులు, విద్య, వైద్యం, ఉపాధిని ... గిరిజన సలహా మండలి, రాష్ట్ర గవర్నర్, దేశ రాష్ట్రపతి ఆధ్వర్యంలో కాపాడాల్సి వుంది. ఆదివాసీల హక్కులు, సహజ వనరులు, అటవీ భూముల రక్షణ చూడాల్సి ఉంది. కానీ దేశ విదేశీ బహుళజాతి సంస్థల ఒత్తిడితో కేంద్రం లోని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం మోనిటైజేషన్ పైప్‌లైన్‌లో భాగంగా 2024 వరకు ఆదివాసీ అడవులను అమ్మకానికి పెట్టి డబ్బు సంపాదించడానికి పూనుకున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ ప్రాంతంలోని అడవులు, భూములలో ప్రైవేటు కంపెనీల ప్రవేశంపై నిషేధం ఉన్నది. ఐదవ షెడ్యూల్ ప్రాంత అడవుల్లో బడా బహుళ జాతి కంపెనీలు సులభంగా ప్రవేశించడానికి వీలుగా పర్యావరణ అటవీ సంరక్షణ చట్టం-1980ను సవరించి మరింత సులభతరం చేసింది.

అటవీ పర్యావరణ పరిరక్షణ చట్టం-1980 ప్రకారం అటవీ ప్రాంతంలోని భూములను అటవీయేతర కార్యక్రమాలకు కేటాయించరాదు. మైనింగ్, భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి అటవీ భూములు కేటాయించరాదు. డిసెంబర్ నెలలో జరిగిన పార్లమెంటు సమావేశంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్స్‌ను సవరించి ఆదివాసీ ప్రాంత అడవులను బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పేందుకు సులభతరం చేసింది. దీంతో ఆదివాసీ ప్రాంత అడవులు, భూముల రక్షణకు ఉన్న చట్టాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి.

ఆదివాసీ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి మైనింగ్ గాని, భారీ ప్రాజెక్టుల నిర్మాణం గాని చెయ్యాలన్నా గ్రామసభ ఆమోదం పొందడం తప్పనిసరి అన్న నిబంధన గతంలో వుండేది. ప్రభుత్వ ప్రాజెక్టు అయితే 70 శాతం గ్రామ సభలో ఆమోదం పొందడం తప్పనిసరి. ప్రైవేటు కంపెనీలకు 80 శాతం గ్రామ సభ ఆమోదం పొందడం తప్పనిసరి. అయితే ఇప్పుడు సవరించిన నిబంధనల ప్రకారం ఎటువంటి ఆమోదం పొందనవసరం లేదు.

ప్రాజెక్టు నిర్వహణపై నివేదిక అక్కర్లేదంట

ప్రాజెక్టు నిర్వహణలో సామాజిక, ఆర్థిక, పర్యావరణ ప్రభావంపై నివేదికను ప్రజలకు పబ్లిక్ హియరింగ్ ద్వారా తెలపాలన్న నిబంధన గతంలో వుండేది. ఇప్పుడు సవరించిన రూల్స్ ప్రకారం ఏ నివేదిక ఇవ్వక్కరలేదు. గతంలో దీనిపై ప్రభుత్వం వివిధ ఎక్స్‌పర్ట్ కమిటీలు నియమించి నివేదిక ఇచ్చేది. సవరించిన రూల్స్ ప్రకారం కంపెనీ నుండి మెజారిటీ సభ్యులు ఉంటారు. ప్రజల తరపున ఉండరు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన భూములు, అడవుల రక్షణకు ఉన్న 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పెసా చట్టానికి అధికారం లేకుండా విచ్చలవిడిగా ఆదివాసీ ప్రాంత అడవులు, భూములు, సహజ వనరులలోకి ప్రైవేటు కంపెనీలు ప్రవేశించడాన్ని సులభతరం చేసింది. దీనివలన ఆదివాసీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలు అడవుల నుండి గెంటివేయబడతారు. నిలువ నీడ లేకుండా వారి జీవన విధానం విచ్ఛిన్నం అవుతుంది.

కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వం గిరిజనుల రాజ్యాంగ హక్కులను సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ఆదివాసీ ప్రాంత అడవులు, భూమి, సహజ వనరులను అదానీకి ధారాదత్తం చేస్తున్నాయి.

అనంతగిరి మండలం నిమ్మలపాడు గ్రామంలో బిర్లా మైనింగ్ కంపెనీ తవ్వకానికి వ్యతిరేకంగా (బిర్లా వర్సెస్ సమత కేసులో) సుప్రీం కోర్టు 1997 సంవత్సరంలో స్పష్టమైన తీర్పునిచ్చింది. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేటు కంపెనీలకు మైనింగ్ లీజు పొందే హక్కు లేదని, ఆదివాసీ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాలు జరపాలంటే కేవలం గిరిజన సహకార సంఘాలకే అర్హత ఉందని, ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతర సంస్థగానే చూడాల్సి ఉంటుందని పేర్కొంది.

ఒడిషా లోని రాయగఢ్ జిల్లాలోని నియంగిరి ప్రాంతంలో (2013లో) వేదాంత వర్సెస్ ఆదివాసీల మధ్య బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. 5వ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ సభల ఆమోదం లేకుండా మైనింగ్ కార్యక్రమాలు నిషేధం. ఆదివాసీ ప్రాంతంలో గ్రామసభల అధికారం సుప్రీంకోర్టు కన్నా గొప్పదని పేర్కొంది. ఈ తీర్పును కూడా జగన్-మోడీ ప్రభుత్వాలు ఉల్లంఘిస్తున్నాయి.

రాజ్యాంగ హక్కుల ద్వారానే పోరాట విజయాలు

పాడేరు ఏజెన్సీ చింతపల్లి అడవుల్లో బాక్సైట్ తవ్వకాలను దుబాయ్ కంపెనీకి అప్పచెప్పేందుకు 1/70 చట్టాన్ని సవరించాలని గిరిజన సలహా మండలి సమావేశంలో 2000లో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష కాంగ్రెస్ తదితర పార్టీలు తీర్మానించినప్పుడు ఒక్క సిపిఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాత్రమే వ్యతిరేకించారు. సిపిఎం మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన పక్షాన పోరాడి రద్దు చేసే వరకు నిలిచింది.

పాడేరు ఏజెన్సీ చింతపల్లి బాక్సైట్ తవ్వకాలకు, అనంతగిరి, అరకు ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలకు 2006లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ...రాస్ అల్ ఖైమ ప్రైవేట్ సంస్థలకు ఒప్పందం చేసినప్పుడు గిరిజన సంఘం, సి.పి.ఎం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాయి. 2008లో చింతపల్లి ఎస్.కోట గ్రామం వద్ద జరిగిన బాక్సైట్ ప్రజాభిప్రాయ సేకరణలో అప్పటి భద్రాచలం ఎం.పి డాక్టర్ బాబూరావు పార్లమెంటులో, ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ అసెంబ్లీలో, అప్పటి గిరిజన ప్రాంత సిపిఎం ప్రజాప్రతినిధులు జిల్లా పరిషత్, ఐటిడిఎ పాలక మండలి, గ్రామ, మండల పరిషత్ సమావేశంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి గిరిజనులకు అండగా నిలబడ్డారు. 2016లో చింతపల్లి ప్రాంతం జర్రెల బ్లాక్‌లో 3 వేల ఎకరాల అటవీ ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాల కోసం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధికి కేటాయిస్తూ ఇచ్చిన జీవో 97 రద్దు చేసే వరకు గిరిజన ప్రజానీకం రాజీ లేని పోరాటం నడిపింది.

పాడేరు ఏజెన్సీలో జల విద్యుత్ ప్రాజెక్టులను అదానీ ప్రవేటు సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ, ఆ ఒప్పందాలు రద్దు చేసే వరకు మరో బాక్సైట్ తరహా పోరాటానికి ప్రజలంతా సన్నద్ధం కావాలి.

(వ్యాసకర్త గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెల్ : 9490630715)

ఏకైక పరిష్కారం ఐక్యత-పోరాటమే

విశ్లేషణ



సిహెచ్. నరసింగరావు

స్వాతంత్ర్యం ముందు నుంచి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది కేంద్ర బిజెపి ప్రభుత్వం. కార్మికులను బానిసలుగా మార్చి నిర్బంధంగా పని చేయించుకుని దోపిడీని తీవ్రం చేయడానికి ప్రయత్నిస్తున్నది. పెట్టుబడిదారీ విధానం అత్యంత లాభాలు గడించే దశ (క్రోనీ కాపిటలిజం) కాలంలో ఉన్నాం. అతి తక్కువ జీతాలిచ్చి అతి ఎక్కువ పని చేయిస్తున్నారు. అత్యాధునీకరణతో పరిశ్రమల్లో ఉపాధి రహిత ఉత్పత్తి సాగుతున్నది. యస్.ఇ.జెడ్ ల పేరుతో కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికులతో చౌకగా (చీప్ లేబర్) పని చేయిస్తున్నది. 2006లో 20 వేల మందితో స్థాపించిన బ్రాండెక్స్ కంపెనీలో నెల జీతం నేటికీ రూ.10 వేల లోపే. ఒక వైపున కోవిడ్ కష్టాల్లో కార్మికులు కూరుకుపోయారు. పనులు పోయాయి. ఉన్న జీతాలు తగ్గాయి. ప్రాణాలు కాపాడుకోవడానికి వైద్యానికి అప్పులు చేయవల్సి వచ్చింది. ఆపదలోని కార్మికవర్గాన్ని ప్రభుత్వాలు ఆదుకోలేదు. నెలకు రూ. 7,500 కనీస సహాయం ప్రతి అర్హులైన పేదలకు ఇవ్వాలని ఆందోళన చేసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇదే అదునుగా కార్మికులపై దాడులు తీవ్రతరం చేశాయి. ఈ ఆపద కాలంలో సిఐటియు శక్తిని మించి రూ. 5 కోట్లు వసూలు చేసి కోవిడ్ బాధితులను ఆదుకోవడానికి కృషి చేసింది. మందులు, కిట్లు పంచింది. కోవిడ్ సెంటర్లు నడిపింది. నిత్యావసర సరుకులు పంచింది. అన్నింటిని మించి వలస కార్మికుల ఆకలి తీర్చడానికి, వారిని గమ్యాలకు చేర్చడానికి కృషి చేసింది. కోవిడ్ కాలంలో అంగన్‌వాడీ, ఆశా, వైద్య కార్మికులను 'సైనికులుగా' పొగిడిన మోడీ ... చనిపోయిన వారికి నేటికీ నష్టపరిహారం ఇవ్వలేదు.కొత్త యాప్‌లతో వీరిపై పని భారం పెరిగింది. కోవిడ్ కాలంలో కూడా మున్సిపల్, బిల్డింగ్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, విద్యుత్ కార్మికులు పోరాడి తమ హక్కులను నిలబెట్టుకున్నారు.

ఢిల్లీ చుట్టూ లక్షలాది మంది పాల్గొన్న రైతాంగ ఉద్యమం తర్వాత ... ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి...దేశంలోకెల్లా జరుగుతున్న భారీ పోరాటం విశాఖ ఉక్కు ఉద్యమం. నేటికి సుమారు 2 సంవత్సరాల నుంచి నిరంతరం సాగుతున్న ఉద్యమం ఇది. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీల సభ 2020 ఫిబ్రవరి 18న స్టీల్ ఉద్యమానికి మద్దతు ప్రకటించింది. జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులతో స్టీల్ ప్లాంట్ గ్రౌండ్‌లో భారీ సభ, 10 వేల మందితో పది కిలోమీటర్ల మానవహారం, యువతీయువకుల 5కె వాక్ లాంటి భారీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 'విశాఖ స్టీల్‌ను అమ్మనివ్వం' అనే ఏకైక నినాదంతో యావత్తు కార్మికులు, అధికారులు 'కాంట్రాక్టు కార్మికుల పోరాట కమిటీ'ని ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో పోరాటం నడిపించడంలో సిఐటియు చొరవ తీసుకుంది. ఢిల్లీ నుంచి కిసాన్ మోర్చా నాయకులను రప్పించి విశాఖ బీచ్‌లో భారీ సభ నిర్వహించింది. కేంద్ర బిజెపి ఒకవైపున దేశ భక్తిని జపిస్తూ మరో వైపున విశాఖ స్టీల్‌ను దక్షిణ కొరియాకు చెందిన 'పోస్కో'కు కట్టబెట్టాలనే ప్రయత్నాలను అడుగడుగునా చేస్తున్నది. దీనిని అడ్డుకోవడంలో సిఐటియు ముందున్నది. విశాఖ స్టీల్‌కు మద్దతుగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ కోటి సంతకాల ఉద్యమం సాగింది. ఇది ప్రజల ఉద్యమంగా మారింది.

విశాఖ ఎల్.జి పాలిమర్స్‌లో (7.5.2020) స్టైరెన్ లీక్ అయి 15 మంది చనిపోయారు. 10 వేల మంది ప్రజలు స్టైరెన్ ప్రభావానికి గురయ్యారు. యాజమాన్యం కాలం చెల్లిన ట్యాంకుల్లో స్టైరెన్ నిల్వ చేయడం, ఉష్ణోగ్రతను నియంత్రించకపోవడం, కనీసం ప్రమాదం జరిగిన వెంటనే అలారం కూడా మోగించకపోవడం లాంటి ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన 6 కమిటీలు ఏకగ్రీవంగా తమ నివేదికల్లో పేర్కొన్నాయి. చనిపోయిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ. 10 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. ఎల్.జి దక్షిణ కొరియా డైరెక్టర్లు నెల రోజులు విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. సుప్రీంకోర్టు సుమోటోగా కేసును విచారించి యాజమాన్యంతో రూ. 50 కోట్లు హైకోర్టు వద్ద డిపాజిట్ చేయించింది. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, ఇతర విషయాలపై చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదు. దీనికి వ్యతిరేకంగా 2021 జూన్ 6న సిఐటియు ఆధ్వర్యంలో 'చలో పాలిమర్స్' పిలుపునిచ్చింది. వందలాది మంది పాల్గొన్నారు. పోలీసులు వంద మందికి పైగా అరెస్టు చేసి కేసులు పెట్టారు. బహుళజాతి సంస్థకు చెందిన దక్షిణ కొరియా దేశంలోని ఎల్.జి కంపెనీ ఎదురుగా అక్కడి ప్రజలు విశాఖ బాధితులకు సంఘీభావంగా నిరసనలు తెలిపారు.

కనీస వేతనం, ఎనిమిది గంటల పని, బోనస్, ఇతర కార్మిక చట్టాలు అదానీ పోర్టులో అమలు కావడం లేదు. యాజమాన్యం కార్మికుల సంఖ్య తగ్గించాలని, కరోనా పేరుతో అక్రమ తొలగింపులు చేపట్టింది. కార్మిక చట్టాల అమలు, ఉద్యోగ భద్రత, బకాయిల సాధన డిమాండ్లతో కార్మికులు నిరంతర పోరాటాలు చేస్తున్నారు. చలో పోర్టు, చలో కలెక్టరేట్, కలెక్టరేట్ వద్ద 34 రోజులు నిరవధిక ధర్నా, పోర్టు గర్జన, కుటుంబ సభ్యులతో సామూహిక నిరసన, పోర్టు గేటు వద్ద 16 రోజుల శిబిరంతో పాటు ప్రత్యేక నాటిక రూపకల్పన, ఫోటో ఎగ్జిబిషన్, వీడియో డాక్యుమెంటరీ, 7,500 పోస్టర్లు, 90 వేల కరపత్రాలు, గోడల మీద రాతలు, ఫ్లెక్సీలతో ప్రచార కార్యక్రమాల ద్వారా కార్మికుల పోరాటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, నిర్వాసితులు, మత్స్యకారుల మద్దతు కూడగట్టి ప్రచారం చేసినందు వల్లనే ఈ ఉద్యమం ఎంతో కాలం కొనసాగుతూ ఉన్నది. 2022 ఆగస్టు 8 నుండి 16 వరకు సాగిన కార్మిక పోరాట ఫలితంగా జీతాలు పెరిగాయి. బోనస్ చెల్లించారు. ఇది కార్మికుల విజయం. నెల్లూరు జిల్లా దామోదర సంజీవయ్య జెన్‌కో విద్యుత్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దని, ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని గత 400 రోజులుగా ఈ ఉద్యమం కొనసాగుతోంది. 2020 జనవరి 21న రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యాన అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు 'థర్మల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ'గా ఏర్పడి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాయి.

రాష్ట్రంలో ఏ మూల కార్మిక సమస్య తలెత్తినా నేనున్నానని సిఐటియు పలికింది. ప్రతి చోటా కార్మికుల హక్కుల కోసం పోరాడింది. మారిన రాజకీయ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లు, బహుళజాతి సంస్థల పక్షాన చేరాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని, కార్మిక శాఖలు, ఫ్యాక్టరీ డిపార్ట్‌మెంట్, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సంస్థలను పని చేయకుండా నిర్వీర్యం చేస్తున్నది. యజమానులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు జరిపే ఏకైక మార్గమే కార్మిక వర్గానికి మిగిలింది. ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించినా "ఐక్యత - పోరాటం" నినాదంతో ముందుకెళ్లడమే ఏకైక పరిష్కారం.

రాష్ట్రంలో ఏ మూల కార్మిక సమస్య తలెత్తినా నేనున్నానని సిఐటియు పలికింది. ప్రతి చోటా కార్మికుల హక్కుల కోసం పోరాడింది. మారిన రాజకీయ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లు, బహుళజాతి సంస్థల పక్షాన చేరాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని, కార్మిక శాఖలు, ఫ్యాక్టరీ డిపార్ట్‌మెంట్, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సంస్థలను పని చేయకుండా నిర్వీర్యం చేస్తున్నది. యజమానులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు జరిపే ఏకైక మార్గమే కార్మిక వర్గానికి మిగిలింది. ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించినా "ఐక్యత - పోరాటం" నినాదంతో ముందుకెళ్ళడమే ఏకైక పరిష్కారం.

/వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు/

జనవాక్యం

ఇతర శాఖల్లో ఖాళీల భర్తీ...?

కొలీజియం విధానం వలన న్యాయమూర్తుల ఎంపిక, భర్తీ ఆలస్యం అవుతుందని కేంద్ర న్యాయ శాఖా మంత్రి అంటున్నారు. మరి సి.బి.ఐ., ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, వివిధ ట్రిబ్యునళ్ళ ఖాళీల భర్తీ ఎందుకు చేయలేకపోతున్నారు? కేంద్ర ఆరోగ్య శాఖలో 20 వేల పైచిలుకు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను బలోపేతం చేయకుండా రాజకీయ అవసరాల కోసం వాటిని బలహీనపరిచే కుతంత్రపు ఆలోచనలకు స్వస్తి పలకాలి.

- ఆర్ గరిమెళ్ల, ఏలూరు.

వృద్ధుల పెన్షన్ పెంచాలి

రేపు ఒకటవ తేదీ నుండి ఇచ్చే వృద్ధాప్య పెన్షను రూ.2750 చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. అంటే గతంలో కంటే 250 ఎక్కువ. వాస్తవానికి ఎప్పుడో రూ. మూడు వేలు చెయ్యాల్సింది. అయినా 2750 రూపాయలు ఇద్దరు ముసలివారికి ఏ మూలకు సరిపోతాయి? వీరికి చెత్త పన్ను మినహాయించారా! ఇంటి పన్ను మినహాయించారా! కరెంటు పన్ను మినహాయించారా! లేదుగదా! కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ రోజుల్లో రూ.2750 ఎలా సరిపోతాయి? పప్పుదినుసులు, నూనె ధరలు చెప్పనలవి కాదు! వీరికి జబ్బు చేస్తే మందులు కొనుక్కోవాలా! సర్కారు దవాఖానాకు పోతే అక్కడ ఏమీ ఉండవు. బయట కొనుక్కోమంటారు. ఇలా అన్ని రెట్లు దడ పుట్టిస్తుంటే రూ. 2750 ఇచ్చి సర్దుకుపోండి అంటే ఏవిధంగా? ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి.

- నార్నె వెంకట సుబ్బయ్య

కోవిడ్ నాసికా టీకా ధర రూ.800

న్యూఢిల్లీ : కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సూది లేకుండా ముక్కు ద్వారా ఇచ్చే బూస్టర్ టీకా (ఇంట్రానాసల్ వ్యాక్సిన్) ధర రూ.800గా ఉంటుందని భారత్ బయోటెక్ మంగళవారం తెలిపింది. ఈ టీకాను 18 ఏళ్లుపైబడిన వారికి బూస్టర్ డోస్‌గా వినియోగించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఆమోద ముద్ర వేసిన సంగతి విదితమే. అయితే మార్కెట్లో ఈ టీకాను రూ.800కు విక్రయిస్తామని, ప్రభుత్వానికి రూ.325కు విక్రయిస్తామని భారత్ బయోటెక్ తెలిపింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) ప్రకటన నెం. eT-East-WAT-36-2022, తేదీ. 23.12.2022
పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీరు/ఈస్ట్/వాల్తేరు వారి పరిధిలో దూసి-పొందూరు సెక్షన్ డౌన్ లైనుపైన 2.50 ట్రాక్ కి.మీ. పొడవు కొరకు అనగా కి.మీ. 756.50 నుంచి కి.మీ. 759.00 వరకు ఓపెన్ జియోటెక్స్ టైల్ & జియో గ్రిడ్ ఉపయోగిస్తూ కట్ మరియు ఫిల్ పద్ధతి ద్వారా త్రూ ఫార్మేషన్ ట్రీట్‌మెంట్ చేయుట.
సుమారు పని విలువ: ₹3,45,12,679.34, **బయానా:** ₹3,22,600/-,

(2) ప్రకటన నెం. eT-East-WAT-37-2022, తేదీ. 23.12.2022
పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీరు/ఈస్ట్/వాల్తేరు వారి పరిధిలో దూసి-పొందూరు సెక్షన్ మధ్యన డౌన్ లైను పైన 3.00 ట్రాక్ కి.మీ. పొడవు కొరకు అనగా కి.మీ. 759.00 నుంచి కి.మీ. 762.00 వరకు ఓపెన్ జియోటెక్స్ టైల్ & జియో గ్రిడ్ ఉపయోగిస్తూ కట్ మరియు ఫిల్ పద్ధతి ద్వారా త్రూ ఫార్మేషన్ ట్రీట్‌మెంట్ చేయుట.
సుమారు పని విలువ: ₹4,14,65,022.80, **బయానా:** ₹3,57,300/-,

పని పూర్తి చేయు కాలం: (రెండు టెండర్లకు) 12 (పన్నెండు) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (రెండు టెండర్లకు) 16.01.2023న 1500 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు **http://www.ireps.gov.in** వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-853/N/22-23

'ఉపాధి'పై పచ్చి అబద్ధాలు

- పనులకు డిమాండ్ తగ్గిందంటున్న కేంద్రం
- క్షేత్రస్థాయిలో ఉపాధి పనుల కోసం కోట్లల్లో దరఖాస్తులు
- సకాలంలో నిధులివ్వకుండా రాష్ట్రాలపై కక్షసాధింపు
- కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలు రూ.4447 కోట్లు

పని డిమాండ్	
ఆర్థిక సంవత్సరం	కుటుంబాలు వ్యక్తులు
2018-19లో	5.87 కోట్లు 9.11 కోట్లు
2019-20లో	6.16 కోట్లు 9.33 కోట్లు
2020-21లో	8.55 కోట్లు 13.32 కోట్లు
2021-22లో	8.05 కోట్లు 12.35 కోట్లు
2022(డిసెంబర్)	6.24 కోట్లు 9.15 కోట్లు

న్యూఢిల్లీ : మనదేశంలో ఎన్నో కోట్ల మంది కుటుంబాలకు పని కల్పిస్తున్న పథకం 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (నరేగా). తమకు పని కల్పించాలని గ్రామాల్లో పేద కుటుంబాలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. అయితే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలన్న వ్యూహంతో అడుగులు వేస్తోంది. నిధుల విడుదల జాప్యం చేస్తూ రాష్ట్రాల్ని ఇబ్బందిపెడుతోంది. ఉపాధి హామీలో పనికి డిమాండ్ తగ్గిపోయిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం అబద్ధాలు చెప్పడానికి కూడా వెనుకాడటం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, నరేగాలో పని డిమాండ్ క్రమంగా తగ్గుముఖం పట్టిందని (డిసెంబర్ 14న) రాజ్యసభలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యల్ని సామాజిక కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు తప్పుబట్టారు. నిజానికి గతంతో పోల్చితే నరేగా కింద పని డిమాండ్ పెద్ద ఎత్తున ఉందని వారు చెబుతున్నారు. గత రెండేండ్ల క్రితం నాటి (కరోనా సంక్షోభం రాకముందు)తో పోల్చితే పని కావాలని డిమాండ్ చేసిన కుటుంబాల సంఖ్య కోట్లల్లో పెరిగిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాజ్యసభలో నిర్మలా సీతారామన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2020-21లో 8.55 కోట్ల కుటుంబాల నుంచి పని డిమాండ్ ఏర్పడగా, 2021-22లో 8.05 కోట్ల కుటుంబాల నుంచి పని డిమాండ్ ఏర్పడిందని చెప్పారు. పని డిమాండ్ స్వల్పంగా 5.8శాతం తగ్గుదల నమోదైందన్నారు. ఇదే ట్రెండ్ 2022-23లోనూ కొనసాగిందని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌నాటికి 6.24 కోట్లకుపైగా కుటుంబాలు పని కోసం డిమాండ్ చేశారని తెలిపారు. రెండేండ్ల క్రితంనాటితో పోల్చితే నరేగా పథకంలో పని డిమాండ్ తగ్గుముఖం పడుతోందన్నారు. నరేగా పథకంలో కీలకమైన గణాంకాల్ని తమకు అనుకూలంగా కేంద్రం అన్వయించుకుంటోందని, వాస్తవంగా పని డిమాండ్ భారీ ఎత్తున పెరిగిందని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం చూసినా, 2019-20తో పోల్చితే ప్రస్తుతం పని కావాలని కోరుతున్న కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉందని చెబుతున్నారు.

పెండింగ్‌లో వేల కోట్లు

ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు రాష్ట్రాల వారీగా (30 నవంబర్, 2022) చూస్తే, పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా రూ.2744 కోట్లు (68శాతం), కేరళలో రూ.456 కోట్లు (10.2శాతం), తమిళనాడులో రూ.210 కోట్లు (4.7శాతం), తెలంగాణలో దాదాపు రూ.140 కోట్లు నిధులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. నిధుల వ్యయంపై ఫిర్యాదుల రావటంతో పశ్చిమ బెంగాల్‌కు నిధుల విడుదల ఆపేశామని కేంద్రం చెబుతోంది. మిగతా రాష్ట్రాలకు నిధుల విడుదల ఎందుకు పెండింగ్‌లో ఉంచారన్నది మాత్రం చెప్పటం లేదు.

ప్రతిఏటా పెరుగుదల

2006లో నాటి యుపిఎ ప్రభుత్వం నరేగా చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం, ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి కనీసం 100 రోజులపాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించాలి. దీనికి సంబంధించి గణాంకాలు, ఇతర వివరాల్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తన వెబ్‌సైట్‌లో విడుదల చేస్తోంది. ఈ గణాంకాల్ని ఆధారంగా చేసుకొనే నిర్మలా సీతారామన్ పని డిమాండ్ తగ్గిందని పార్లమెంట్‌లో వెల్లడించారు. కానీ వాస్తవంగా మార్చి 2018తో పోల్చితే డిసెంబర్ 2022లో పని డిమాండ్ పెరిగిందని గణాంకాలే చెబుతున్నాయి. లాక్‌డౌన్ సమయంలో, కోవిడ్ నిబంధనలు అమల్లో ఉన్నప్పుడు పట్టణాల్లో కోట్లమంది ఉపాధి కోల్పోయారు. వారంతా తమ తమ గ్రామాలకు తిరిగివచ్చారు. దీంతో 2020-21, 2021-22లో పని డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశంలో కోవిడ్ నియంత్రణలేవీ లేవు. గ్రామాలకు తిరిగి వచ్చినవారంతా పట్టణాలకు వెళ్లిపోయారు. అయినా పని డిమాండ్‌లో పెద్దగా తగ్గుదల లేదన్నది రాజకీయ విశ్లేషకులు వాదన.

మరింత పెరుగుతుంది : ఎస్.విజయ్ రామ్, పీపుల్స్ యాక్షన్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ

కరోనా మొదటి వేవ్‌లో (2020-21) నరేగా పథకంలో పని డిమాండ్ కుటుంబాల విభాగంలో 38.7శాతం, వ్యక్తుల విభాగంలో 42.7శాతం పైగా ఎక్కువగా నమోదైంది. మొదటివేవ్‌తో పోల్చితే రెండో వేవ్‌లో పని డిమాండ్ 5.8 శాతం (కుటుంబాలు) పెరిగింది. ప్రతిఏటా పని డిమాండ్ పెరుగుతోందని, కోవిడ్ నిబంధనలు పోయినా పని డిమాండ్ తగ్గలేదని 'పీపుల్స్ యాక్షన్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ' పరిశోధకుడు ఎస్.విజయ్ రామ్ చెబుతున్నారు. "ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా మూడు నెలల సమయముంది. డిసెంబర్‌నాటికి 6.24 కోట్ల కుటుంబాల నుంచి పని డిమాండ్ ఏర్పడింది. మరో మూడునెలల్లో మరింత పెరుగుతుంది" అని చెప్పారు. మరోవైపు ఈ ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు సమయానికి అందటం లేదన్న విషయాన్ని ఆయన ఎత్తిచూపారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల మొత్తం రూ.4447 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉందని స్వయంగా కేంద్రమే చెబుతోందన్నారు.

సిపిఎం పొలిట్ బ్యూరో భేటీ ప్రారంభం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పొలిట్‌బ్యూరో సమావేశం మంగళవారం ప్రారంభమైంది. సిపిఎం కేంద్ర కార్యాలయమైన స్థానిక ఎకె గోపాలన్ భవన్‌లో రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో సమకాలీన రాజకీయ, ఆర్థిక పరిస్థితులతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా ప్రధానంగా చర్చించనున్నట్లు ఆ పార్టీ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. అలాగే త్రిపురతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపైనా సమావేశంలో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చిలో త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి విదితమే. పొలిట్‌బ్యూరో సమావేశంలో ఏచూరితో పాటు ప్రకాశ్ కరత్, మానిక్ సర్కార్, బృందా కరత్, పినరయి విజయన్, బివి రాఘవులు, ఎండి సలీం, సూర్యకాంత్ మిశ్రా, రామచంద్ర దోమ్, తపన్ సేన్, నిలోత్పల్ బసు, జి రామకృష్ణన్, ఎంఎ బేబి, ఎంవి గోవిందన్, అశోక్ దావలే, ఎ విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రింగ్ రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: 0886-2475029 (Gen), 2485260 (Mgr), Email: iob1067@iob.in

(APPENDIX-IV) **స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తేది.**28-03-2022**న జారీ చేసిన నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.28-03-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.30,21,493/-** (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఒక వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు అయిన శ్రీ దగ్గుమాటి నరేంద్ర బాబు,** నివాసం: ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, వెంకట హైట్స్, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 (ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారు) వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతంకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.22-12-2022**న **స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి జామీనుదారులకి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.30,21,493/-** + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా పై చెప్పిన తేది నుండి చెల్లింపు తేది వరకు, డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేసి మిగతా మొత్తమును చెల్లించవలెను. స్వాధీనత నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.32,73,771/-** + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేది వరకు చెల్లించవలెను.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు
పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పటమట, ఆర్.యస్ నెం.70/1సి-పార్టు, పాత నెంలు.70, 70/3, పాత నెం.204లోని 2200 చ॥గ॥లలో 84 చ॥గ॥లు అవిభాజ్య ఉమ్మడి వాటాతో గల స్థలం అందు "వెంకట్ హైట్స్" అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో డోర్ నెంలు.62-1-13, 62-1-14, 62-1-15, 62-1-15ఎ, 62-1-17, అసెస్‌మెంట్ నెంలు 2544623, 254626, 254627తో గల ఫ్లాట్ నెం.201. **హద్దులు: తూర్పు:** అవనిగడ్డ బాబ్జి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం:** దబ్బెర నారాయణరావు, ఇతరులకు చెందిన ఆస్తి మరియు రోడ్డు, **పడమర:** డా॥చింత నారాయణ రావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.

తేది : 22-12-2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గాంధీనగర్ బ్రాంచి : సన్యాశిరాజు వీధి, గాంధీనగర్, విజయవాడ- 520003

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్ నగర్ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ సిరి స్టార్ ప్రొడక్ట్స్,** ప్లాట్ నెం. 73, బ్లాక్ నెం. 05, 1వ అంతస్తు, న్యూ ఆటోనగర్, కానూరు గ్రామం, పెనమలూరు మండలం, విజయవాడ, కృష్ణా, ఎపి - 520007. **2) శ్రీ కాగిత రామకృష్ణ (ప్రొప్రయిటర్),** తండ్రి : లేటు శివరామకృష్ణ, డి.నెం. 18/167-2, సుకర్లాబాద్, మచిలీపట్నం, కృష్ణ, ఎపి-521001. **3) శ్రీమతి కాగిత రత్నకుమారి (హామీదారు),** భర్త : లేటు శివరామకృష్ణ, డి.నెం. 18/167-2, సుకర్లాబాద, మచిలీపట్నం, కృష్ణ, ఎపి-521001. **4) శ్రీ కొమరవోలు భరత్‌నాయుడు (హామీదారు)** డి.నెం. 41-1/16-4/1బి, బాపనయ్య నగర్, 1వ క్రాస్, కృష్ణలంక, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520013 వారు నోటీసు తేది 17-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 97,83,624.28 పై (అక్షరాలా తొంభై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 17-06-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 23-12-2022** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 97,83,624.28** పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
1వ ఐటమ్ : శ్రీమతి కాగిత రత్నకుమారి, భర్త : లేటు శివరామకృష్ణ గారి పేరిట కృష్ణా జిల్లా, మచిలీపట్నం మండలం, సుకర్లాబాద, మున్సిపల్ వార్డు నెం. 18, డి.నెం. 18/167 వద్ద 304 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** కాగిత రామకృష్ణ మరియు పరస భ్రమరాంభ గార్లకు చెందిన ఆస్తి, **దక్షిణం :** పామర్తి నాంచారయ్య మరియు ఈడె ఇందు గార్లకు చెందిన ఆస్తి, **పడమర :** పామర్తి నాగేంద్రరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : పరస ప్రసాద్ మరియు పరస బాబు గార్లకు చెందిన ఆస్తి. **డాక్యుమెంట్ నెం. 4169/2016, తేది : 23-05-2016.**
2వ ఐటమ్ : శ్రీ రామకృష్ణ, తండ్రి : లేటు శివరామకృష్ణ గారి పేరిట కృష్ణా జిల్లా, మచిలీపట్నం మండలం, సుకర్లాబాద, మున్సిపల్ వార్డు నెం. 18, డి.నెం. 18/167 వద్ద 210 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** మాతంగి సుందరరావు గారి ఇల్లు, **పడమర :** కాగిత రత్నకుమారి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** పరస భ్రమరాంభ గారికి చెందిన ఆస్తి **డాక్యుమెంట్ నెం. 4169/2016, తేది : 23-05-2016**

తేది : 23-12-2022 — సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అమరావతి బ్రాంచి : అమరావతి, గుంటూరు జిల్లా.

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీ దామర్ల వెంకట భార్గవ్, తండ్రి : సుబ్బయ్య, 2-4-11, విజయవాడ రోడ్డు, అమరావతి, గుంటూరు. **2) కో-అప్లికెంట్ : శ్రీ గాదె నాగేశ్వరరావు,** తండ్రి : వెంకయ్య, హెచ్.నెం. 8-78, కందిపప్పు మిల్లు దగ్గర, అమరావతి- 522020

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	బకాయి మొత్తము (రూ.) ది. 01-12-2022
Housing Loan	రూ. 31,50,000/-	25-07-2019	Rs. 32,35,395.89

ప్రాథమిక హామీ : ఆస్తికి హౌసింగ్ లోన్ కొరకు తనఖా పెట్టబడిన ఆస్తి వివరములు :
షెడ్యూలు - ఎ : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు సిటి, రాజరాజేశ్వరి పురం, స్వామి థియేటర్ దగ్గర, నల్లపాడు గ్రామం, డి.నెం. 53/బి, పట్టా నెం. 603, బ్లాక్ నెం. 16, మున్సిపల్ వార్డు నెం. 18, డోర్ నెం. 3-4-343 & 3-4-236/1 వద్ద 3220.1/2 చ॥గ॥ల విస్తీర్ణంలోని "కంచన టవర్స్" అపార్ట్‌మెంట్. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పుగల మున్సిపల్ రోడ్డు-173.6 అ॥, **దక్షిణం** : వై. ఇన్నెసమ్మ గారి ఆస్తి - 76 అ॥, కండె ఆంజనేయులు గారి ఆస్తి - 64 అ॥, మొత్తం - 140 అ॥, **పడమర :** 30 అ॥ వెడల్పు గల మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు - 240.6 అ॥, **ఉత్తరం :** రింగ్ రోడ్డు - 140 అ॥
షెడ్యూలు - బి : పైన పేర్కొన్న ఆస్తి 3220.1/2 చ॥గ॥లు లేదా 2692.75 చ॥మీ॥ల విస్తీర్ణంలోని అవిభక్త, పేర్కొనబడని మరియు అదృశ్య వాటా 35.78 చ॥గ॥ లేదా 29.89 చ॥మీ॥ల విస్తీర్ణంతో కలుపుకొని "కంచన్ టవర్స్" అపార్ట్‌మెంట్ నందు 1017 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలపి) ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 216. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్ క్రింద మా అమరావతి బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 23-11-2022న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 06-12-2022 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎస్‌సిఐ ఉద్యోగుల ఆందోళన

షిప్పింగ్ కార్పొరేషన్‌ను ముక్కలు చేయొద్దు

- ప్రైవేటీకరణ కోసమే డీమెర్జింగ్
- ఎస్‌సిఐ ఉద్యోగులు, కార్మికుల డిమాండ్
- ముంబయిలోని ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌సిఐ) ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆ సంస్థ ఉద్యోగులు, కార్మికులు ఆందోళనబాట పట్టారు. మంగళవారం ముంబయిలోని ఎస్‌సిఐ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఎస్‌సిఐని ముక్కలుగా విడగొట్టే కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ కసరత్తు చేస్తోందని, ఇది ప్రజా ప్రయోజనాలకే కాకుండా దేశ రక్షణకు కూడా తీవ్ర విఘాతం కలిగిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటీకరణ దిశగా షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను చిన్నచిన్న ముక్కలు చేసే డీమెర్జింగ్ చర్యలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 'సేవ్ ఎస్‌సిఐ..స్టాఫ్ డీమెర్జింగ్' అంటూ నినదించారు. 'సేవ్ ఎస్‌సిఐ, సేవ్ అవర్ జాబ్స్, సేవ్ నేషన్' అని రాసివున్న ప్లకార్డులు చేబూని ప్రధానకార్యాలయం వద్దకు ప్రదర్శనగా వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌సిఐ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మనోజ్ యాదవ్ మాట్లాడుతూ షిప్పింగ్ ఎస్‌సిఐ రెండు భాగాలుగా విడగొట్టి షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ల్యాండ్ అండ్ అసెట్స్ లిమిటెడ్ పేరుతో చిన్నచిన్న సంస్థలుగా చేయాలని మోడీ సర్కార్ ప్రతిపాదిస్తోందని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు ఎంతో కష్టపడి ఎస్‌సిఐని రూ.వెయ్యి కోట్ల సంస్థగా తీర్చిదిద్దారని, ఇప్పుడు తమ కష్టార్జితాన్ని కేంద్రం ముక్కలు చేసి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. ప్రయివేటీకరిస్తే శాశ్వత ఉద్యోగాలకు స్వస్తి పలుకుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎస్‌సిఐను విభజనను తక్షణమే ఉపసంహరించు కోవాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- త్రిపుర ప్రజానీకానికి వామపక్షాలు, కాంగ్రెస్ పిలుపు

ఇండియా న్యూస్‌నెట్‌వర్క్- అగర్తల

త్రిపురలో బిజెపి అరాచక పాలన నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని ఆ రాష్ట్ర ప్రజలకు వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీర్‌జిత్ సిన్హా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి యుధిష్టర్ దాస్, ఎఐఎఫ్‌బి కార్యదర్శి పరేశ్ సర్కార్, ఆర్ఎస్‌పి కార్యదర్శి దీపక్ దేవ్, సిపిఐ(ఎంఎల్) పార్థా కర్మార్ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో పౌర హక్కులు అణిచివేతకు గురౌతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని, ప్రజలు ఓటు వేసే హక్కును కూడా బిజెపి ప్రభుత్వం హరించివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై క్రూరమైన నేరాలు జరుగుతు న్నాయని తెలిపారు. నేరస్థులు అధికార పార్టీ నేతల అనుచరులు లేదా అధికార పార్టీ మద్దతున్న వారే ఎక్కువగా ఉండటంతో పోలీసులు తిరిగి బాధితులపైనే అక్రమ కేసులు బనాయిస్తూ మరింత వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరించడానికి సంఘటితంగా పోరాడుదామని ప్రజానీకానికి పిలుపు నిచ్చారు. త్రిపురలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రజాస్వామ్య వాతావరణంలో నిర్వహించడానికి, ప్రతీ ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కును కల్పించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి కూడా విజ్ఞప్తి చేశారు.

సరిహద్దుతో చెలగాటం

- అంగుళం కూడా వదలబోమన్న కర్ణాటక
- న్యాయపోరాటానికి సై అంటున్న మహారాష్ట్ర

ముంబయి : కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం, మహారాష్ట్రలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రెండూ కూడా ఆ రాష్ట్రాలకు మధ్యనున్న సరిహద్దు గ్రామాలతో చెలగాటమాటుతున్నాయి. రోజుకో కొత్త వివాదాన్ని తెరపైకి తీసుకొస్తూ సరిహద్దు ప్రజానీకంతో ఆటలాడుకుంటున్నాయి. కర్ణాటకలో మరాఠా మాట్లాడే ప్రజలున్న 865 గ్రామాలను మహారాష్ట్రలో కలపాల్సిందేనంటూ తాజాగా మహారాష్ట్రలోని షిండే ప్రభుత్వం తీర్మానించింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టులో న్యాయపోరాటం సాగించేందుకు వీలుగా ప్రస్తుతం నాగ్‌పూర్‌లో జరుగుతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేలా కర్ణాటకను కేంద్రం ఆదేశించాలని కూడా షిండే ప్రభుత్వం డిమాండ్ చేసింది. మహారాష్ట్రకు ఒక్క అంగుళం భూమి కూడా ఇచ్చేది లేదని గత గురువారం కర్ణాటక అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే.

వర్కర్స్ పార్టీ వార్షిక సమావేశంలో మాట్లాడుతున్న కిమ్ జోంగ్

వృద్ధి బాటలో ఉత్తరకొరియా

పాంగ్‌యాంగ్ : కోవిడ్ మహమ్మారి వంటి విపత్తులను సైతం ఎదుర్కొంటూనే ఉత్తర కొరియా ఆర్థికంగా వృద్ధిపథంలో దూసుకెళ్తోందని, సైనికంగానూ ఎన్నో విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తోందని ఆ దేశ అధ్యక్షులు కిమ్ జోంగ్ ఉన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన విభాగాధిపతులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఈ సందర్భగా ఆయన ప్రశంసించారు. వర్కర్స్ పార్టీ వార్షికోత్సవ సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం ప్రసగించారు. గతేడాది అన్నింటా 'విజయాలు..ప్రగతి' సాధించామని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో సమస్యలపై సంఘటిత పోరాటాలతో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉత్తర కొరియా అధికృత వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్ఎ) ఒక కథనం ప్రచురించింది. రాజకీయంగానూ, సైనికంగానూ, ఆర్థికంగానూ, సాంస్కృతికంగానూ అన్ని రంగాల్లోనూ గణనీయమైన ప్రగతిని, విజయాలను సాధించామని కిమ్ వివరించారు. అన్ని అవరోధాలను అధిగమిస్తూ వాస్తవిక పురోగతిని సాధిస్తూ పోరాటంపై విశ్వాసంతో దేశం ముందుకెళ్తోందని ఆయన తెలిపారు. ఈ ఏడాది రికార్డు సంఖ్యలో క్షిపణులను ఉత్తర కొరియా పరీక్షించింది. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను సైతం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించుకొని పరీక్షించి విజయం సాధించింది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Small Finance Bank
కార్పొరేట్ ఆఫీస్: నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ ఫ్లోర్, ఫేజ్ 2, అన్నాశాలయ్, చెన్నయ్, తమిళనాడు 600022

డిమాండ్ నోటీసు — తేదీ 12.12.2022

1.మెస్సర్స్ వంశీకాటన్ తరపున ఆసంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ రమేష్‌బాబు అమిర్నేని, ఫ్లాట్ నెం.104, గ్రౌండ్‌ఫ్లోర్, శ్రీ సత్యసాయి ఎన్‌క్లేవ్, డోర్ నెం.4-5-18/1, 1వ లేన్, విద్యానగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522007
2. రమేష్‌బాబు అమిర్నేని తండ్రి నరసింహారావు, ఫ్లాట్ నెం.104, గ్రౌండ్‌ఫ్లోర్, శ్రీ సత్యసాయి ఎన్‌క్లేవ్, డోర్ నెం.4-5-18/1, 1వ లేన్, విద్యానగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522007
3.పోతూరి రాజేంద్రనాయుడు, తండ్రి పోతూరి మునిరెడ్డి, ఫ్లాట్ నెం.డి2, సాయి వెంకట రెసిడెన్సీ, 2వ లైన్ ఎక్స్‌టెన్షన్, జెకెసినగర్, జెకెసి కాలేజ్ వెనుక, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522006.
4. శ్రీమతి నాలం హైమవతి, భర్త రాంప్రసాద్, నెం.13-2-73, 2వ లైన్, గుంటూరు వారి తోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522001.
5.రాంప్రసాద్ నాళం, తండ్రి కోటేశ్వరరావు నాలం, నెం.13-2-73, 2వ లైన్, గుంటూరు వారి తోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522001.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క యు/ఎస్ 13(2) క్రింద నోటీసు

1. పై అంశానికి సంబంధించి, ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, మీ వినతి మేరకు మా గుంటూరు బ్రాంచ్ ద్వారా దిగువ పేర్కొన్న విధంగా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశాము. ఇందులో మీ యొక్క హామీ (గ్యారంటీ) కూడా వుంది.

మంజూరు తేది	మంజూరు లేఖ రిఫ్.నం.	లోను ఎకౌంట్ నం.	సదుపాయముల యొక్క స్వభావం మరియు పరిమితి/లోను మొత్తం	ఎన్‌పిఎ యొక్క తేది
28/05/2019 & 15/06/2020	ESFB/VIJAYAWADA/2019/19 ESFB/SOU/CHE/06-FY21/13 (Covid Topup - Term Loan)	200001079573 and 085TL31202110001	ఓవర్‌డ్రాఫ్ట్ - రు.2,50,00,000/-, వర్కింగ్ క్యాపిటల్ టీమ్‌లోన్ రు.50,00,000/-	28/10/2022

2. ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలులోని స్థిరాస్తులను మీరు తనఖా పెట్టిన తరువాత ఈ రుణం మీకు మంజూరు చేయబడిన విషయం తెలిసిందే.
3. మీరు మీ రుణబకాయిలను సకాలంలో చెల్లించకపోవటంతో మీ రుణఖాతాను భారతీయ రిజర్వ్‌బ్యాంక్ మార్గదర్శక సూత్రాల ప్రకారం 28-10-200వతేదీన నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించాము. ఇక్కడ పేర్కొన్న నిరర్థక ఆస్తి ఇకపై ఎన్‌పిఎ అని వ్యవహరించబడుతుంది. పైన పేర్కొన్న తేదీన ఎన్‌పిఎగా వర్గీకరింపబడిన ఆస్తిపై మీ నుండి **రు.2,86,64,969/-**(రెండుకోట్ల ఎనభై ఆరు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిదివందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రము)తో పాటు రుణ ఒప్పందం ప్రకారం మీరు అంగీకరించిన వడ్డీ, 29-10-2022 నుండి నెలకు 2 శాతం వంతున చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే పెనాల్టీ వడ్డీ కలిపి చెల్లించాల్సి వుంటుంది.
మీ బకాయి సొమ్మును చెల్లించవలసిందిగా పలుమార్లు డిమాండ్ నోటీసులు జారీ చేయటంతో పాటు మౌఖిక వినతులు కూడా చేసినప్పటికీ రుణ ఒప్పందం ప్రకారం మీరు రుణబకాయి మొత్తాన్ని ఇప్పటి వరకూ చెల్లించలేదు.
4. పైన పేర్కొన్న కారణాల మేరకు ఈ నోటీసు ప్రచురితమైన 60 రోజులోగా మీరు మీ రుణబకాయిలను పూర్తిగా చెల్లించాలని కోరుతున్నాము. లేనియెడల పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు మేము మీరు తనఖా పెట్టిన ఆస్తులపై తదుపరి చర్యలు ప్రారంబిస్తాము. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం మాకు సంక్రమించే అధికారాలు 1. మీరు తనఖాపెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవటంతో పాటు మా బకాయి సొమ్ము రికవరీ చేసుకునేందుకు వాటిని విక్రయించటం లేదా లీజుకివ్వటం వంటి చర్యలు చేపట్టే అధికారం, 2. తనఖా ఆస్తుల నిర్వహణను మీ నుండి స్వాధీనం చేసుకుని వాటిని మీరు ఇతరులకు విక్రయించటం లేదా లీజుక్విటం, యాజమాన్య హక్కుల బదిలీ వంటి చర్యలకు పాల్పడకుండా కట్టడి చేసే అధికారం వంటివి వుంటాయి.
5. పైన పేర్కొన్న చర్యల ద్వారా లభించిన సొమ్మును ముందుగా మాకు అయిన(మీ రుణ బకాయిల వసూలుకోసం మేం భరించిన) అన్ని ఖర్చులు, ఛార్జీలు, వ్యయాలకు వర్తింప చేసిన తరువాత మిగిలిన మొత్తాన్ని పైన పేర్కొన్న విధంగా మీ నుండి రికవరీ చేయాల్సిన బకాయిలకు వర్తింప చేస్తాము. ఆ సొమ్ము మీ రుణబకాయిల మొత్తానికి సరిపోకపోతే మిగిలిన మొత్తాన్ని మీరు చెల్లించాల్సి వుంటుంది.
6. ఈ నోటీసు మీకు అందిన తరువాత ఈ నోటీసులో పేర్కొనబడిన ఏ ఒక్క తనఖా ఆస్తిని బ్యాంకు ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా విక్రయించటం లేదా లీజుకివ్వటం వంటి చర్యలకు మీరు పాల్పడరాదని గమనించగలరు.
7. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తులను విడిపించుకునేందుకు మీకు పూర్తి హక్కులుంటాయన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాము. అదే విధంగా మీ తనఖా ఆస్తుల విక్రయం ద్వారా లభించిన సొమ్ము మీ రుణ బకాయిలకు సరిపోని పక్షంలో మిగిలిన బకాయి మొత్తాన్ని రాబట్టుకునేందుకు మీకు వ్యతిరేకంగా డెట్ రికవరీ ట్రిబ్యునల్/కోర్టులు లేదా చట్టప్రకారం అందుబాటులో వుండే మరే వేదికనైనా ఆశ్రయించే హక్కును మేం రిజర్వ్ చేసుకున్నాము.
8. పైన పేర్కొన్న చట్టంలోని నిబంధనల మేరకు తదుపరి చర్యలకు పాల్పడే మా హక్కులకు ఎటువంటి ఇబ్బంది కలిగించని రీతిలో ఈ నోటీసు జారీ చేయబడిందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాము.
అందువల్ల మీ నుండి 01-12-2022 నాటికి మాకు రావల్సిన బకాయి మొత్తం **రు.2,95,13,002/-** (రెండుకోట్ల తొంభై ఐదు లక్షల పదమూడు వేల రెండు రూపాయలు మాత్రము)ను ఈ నోటీసు ప్రచురితమైన 60 రోజుల్లో పూర్తిగా చెల్లించాల్సిందిగా మీకు సూచిస్తున్నాము. లేని యెడల పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం మాకు లభించిన అధికారాల మేరకు తదుపరి చర్యలను ప్రారంభిస్తామని తెలియచేస్తున్నాము.

తనఖా ఆస్తుల షెడ్యూలు
ప్రోపర్టీ 1: సేల్ డీడ్ నెం.1015/2010 ప్రకారం అమిర్నేని రమేష్ బాబుకు చెందిన నివాసిత ఆస్థి. గుంటూరు జిలాల్ల (పాత) గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్ ప్రస్తుత కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో గుంటూరు మున్సిపల్ లిమిట్స్ లో అసెస్మెంట్ నెం.5881/25, డి.నెం.4-5-18/1 కలిగి వున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌తో సహా కొరిటెపాడు గ్రామంలోని డి.నెం.17బి విద్యానగర్‌లో వున్న 1110 చ.గజాలు లేదా 928.07 చ.మీ విస్తీర్ణం కలిగిన ఆస్థి మొత్తం. హద్దులు: ఉత్తరం.మందూరి వెంకటేశ్వర్లు, ఎడ్లపాటి వసుంధరాదేవికి చెందిన ఆస్థి, దక్షిణం. డాక్టర్ పి లక్ష్మణరావుకు చెందిన ఆస్థి, తూర్పు. మున్సిపల్ రోడ్, పశ్చిమం. కంతేటి స్వర్ణకుమారికి చెందిన ఆస్థి. ఫ్లాట్ నెం.104 యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా (పాత) గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుత కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్‌లోని గుంటూరు మున్సిపల్ లిమిట్స్‌లో వున్న కొరిటెపాడు గ్రామంలో 1110 చ.గజాల విస్తీర్ణం లేదా 928.07 చ.మీటర్ల విస్తీర్ణంలోని 1900 చ.అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో స్టిల్ట్ ఫ్లోర్‌లో వున్నకార్ పార్కింగ్ ఏరియా తోపాటు 55 చ.గజాలు లేదా 45.99 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన అవిభక్త, అనిర్దేశిత స్థలం, 'సత్యసాయి ఎన్‌క్లేవ్' పేరు కలిగిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అసంపూర్తి నిర్మాణంలో వున్న 3 బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.104తో పాటు ప్రస్తుత, భవిష్యత్ నిర్మాణాలకు చెందిన మొత్తం ఆస్థి. హద్దులు: ఉత్తరం. ఓపెన్ టు స్కై, దక్షిణం. ఓపెన్ టు స్కై, తూర్పు. ఓపెన్ టుస్కై, పశ్చిమం. కారిడార్. తో పాటు భూమిపై నిర్మితమైన, అనుసంధానింపబడిన మొత్తం అన్ని భవనములు, నిర్మాణములు, అందకు సంబంధించిన ఈజ్‌మెంటరీ/మామూల్ హక్కులతో కలిపి.
ప్రోపర్టీ నెం.2, ఐటెం నెం.1: గుంటూరు జిల్లా గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్ పాత గుంటూరు గ్రామం (కరెంట్ ఆఫీస్ వద్ద పొన్నూరు రోడ్)లో డి.నెం.918/1తో వున్న 4.56 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమిలో పడమర వైపు వున్న 2904 చ.గజాల విస్తీర్ణం వున్న భూభాగంలోని 517.3 చ.గజాలు లేదా 446.42 చ.మీటర్ల ఖాళీ స్థలం మొత్తం. ఈ భూభాగానికి (3454/1998)కి **హద్దులు:** ఉత్తరం. దామెర్ల సత్యనారాయణ ఇతరులకు విక్రయించిన భూమి, దక్షిణం. కేశంసెట్టి వెంకయ్యకు చెందిన భూమి, తూర్పు. విక్రేత హైమవతికి విక్రయించిన ఆస్థి, పశ్చిమం. రావి సుబ్బయ్యకు చెందిన భూమి.
ఐటెం నెం.2: శ్రీమతి నాళం హైమవతికి చెందిన నివాసిత ఆస్థి. గుంటూరు జిల్లా గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్ పాత గుంటూరు గ్రామంలో డి.918/1తో వున్న 4.56 ఎకరాల స్థలంలో వున్న 2904 చ.గజాల స్థలంలో తూర్పు వైపు వున్న 2386.6 చ.గజాలు లేదా 2052.47 చ.మీటర్ల ఖాళీ స్థలం మొత్తం (3453/1998). హద్దులు: ఉత్తరం. దామర్ల సత్యనారాయణ ఇతరులకు విక్రయించిన స్థలం. దక్షిణం. కేశంసెట్టి వెంకయ్యకు చెందిన భూమి, తూర్పు. బైపాస్‌రోడ్‌కు చెందిన స్థలం, పశ్చిమం. రామప్రసాద్‌కు విక్రేత విక్రయించిన భూమి. పైన పేర్కొన్న రెండు షెడ్యూల్స్‌లోని ఆస్థి ఒకే ప్లాట్ కింద విలీనమై మొత్తం 2904 చ.గజాల ఖాళీ స్థలం మాత్రం.
గమనిక: ప్రోపర్టీ నెం.2 లోని ఐటెంలు 1, 2లలో మొత్తం 338.46 చ.గజాల విస్తీర్ణం కలిగిన భూమి జాతీయ రహదారి విస్తరణ కోసం సేకరించబడినది.

అధీకృత అధికారి (ఎంఎస్‌ఎంఇ)
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

న్యూటన్ గురించి తెలుసా?



పిల్లలూ, తత్వవేత్త, సిద్ధాంత కర్త, ఖగోళ శాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్ గురించి తెలుసుకుందామా!

సర్ ఐజాక్ న్యూటన్ ఇంగ్లాండ్‌లో ఊల్స్ తోర్ప్‌లో లింకన్ షైర్ అనే ఊళ్లో 1642 డిసెంబర్ 25న జన్మించారు. నెలలు నిండక మునుపే పుట్టడంతో చాలా తక్కువ బరువుగా ఉండేవారు. న్యూటన్ తండ్రి న్యూటన్ జననానికి మూడు నెలల ముందు మరణించారు. దాంతో న్యూటన్ బాల్యం అమ్మమ్మ, తాతయ్యల దగ్గర గడిచింది. బలహీనమైన ఆరోగ్యం వల్ల తోటి పిల్లలతో ఆడేవాడు కాదు. ఒంటరిగా ఆలోచిస్తూ ఉండేవాడు. 12 ఏళ్ల వయసులో గ్రామర్ స్కూల్లో ఉన్నప్పుడు తన మేధోశక్తితో తోటి పిల్లల్ని ఆకట్టుకున్నాడు. భౌతిక, గణిత శాస్త్రాలకు సంబంధించిన సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టేవాడు.

న్యూటన్ తరువాత ట్రినిటీ కాలేజీలో చదివాడు. ఏ పనిచేస్తూన్నా.. చుట్టూ ఏం జరుగుతుందో కూడా తెలియనంతగా మునిగిపోయేవాడు. గణిత శాస్త్ర సమస్యల పరిష్కారం కనుగొంటూ తీవ్రంగా ఆలోచించేవాడు. గణితంలో న్యూటన్ ఆసక్తి చూసిన ఓ ఉపాధ్యాయుడు ఆయన్ని పై చదువుకు పంపాడు. దాంతో న్యూటన్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో చేరి భౌతిక, గణిత శాస్త్రాల అధ్యయనం ప్రారంభించాడు. తక్కువ కాలంలోనే అద్భుతమైన భౌతిక, గణిత శాస్త్ర సామర్థ్యంతో తోటి విద్యార్థుల, ఉపాధ్యాయుల ప్రశంసలను అందుకున్నాడు. రోజులో 18 గంటలు చదువుతూ యూనివర్సిటీలో గ్రీకు, లాటిన్, హిబ్రు భాషలను, లాజిక్, జ్యామితి, త్రికోణమితిల ఎంచుకున్నాడు.

తరచుగా కెప్లర్, ఇతరులు రాసిన, తయారుచేసిన గొప్ప ప్రయోగాలపై అధ్యయనం చేసేవాడు. కాంతి, రంగు మీద పరిశోధనలు చేశాడు. అవన్నీ ఒక పుస్తకంగా ప్రచురించాడు. దాంతో కేంబ్రిడ్జిలో గణిత శాస్త్ర ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు.

న్యూటన్ విశ్లేషణాత్మక జ్యామితి, బీజగణితంపై తన దృష్టి సారించారు. బైనామినల్ సిద్ధాంతం, అనంతం సిరీస్ విస్తరణ కోసం కొత్త పద్ధతులు కనుగొన్నారు. ప్రత్యక్ష, విలోమ పద్ధతులు ఆ కాలంలో ఆయన చేసిన ప్రధాన ఆవిష్కరణలు. తర్వాత కాంతి మీద అనేక ప్రయోగాలను నిర్వహించారు. న్యూటన్ అద్భుతమైన రచయిత కూడా. అనేక శాస్త్రీయ విషయాల మీద ఎన్నో పుస్తకాలను రాశారు. 84 ఏళ్ల వయసులో 1727లో మార్చి 20న మరణించారు.

నేను గీసిన బొమ్మ

బి.హారిణి రెడ్డి,
6వ తరగతి, అరవింద హైస్కూలు, కుంచనపల్లి, గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మనుషుల మధ్య దూరాన్ని తగ్గించడంలో... సౌకర్యాలు కల్పించడంలో.. విశ్వ రహస్యాలు ఛేదించడంలో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురోగతి సాధించింది. కానీ ప్రస్తుత కాలంలో ఆ సాంకేతికతకు మారుపేరుగా నిలిచిన సౌకర్యాలనే అంధవిశ్వాసాలకు వారధులుగా వేసుకుంటూ సమాజాన్ని తిరోగమన కాలానికి తీసుకుపోతున్నారు.

విజ్ఞాన వేదికలపై నుంచి అజ్ఞాన ప్రవాహం!

ట్రెండ్ 2022

ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా మనమే వ్యాక్సిన్ తయారు చేసుకున్నాం. అంతటి సామర్థ్యాన్ని సాధించినా.. అంతే స్థాయిలో మూఢ విశ్వాసాల వరదలో కొట్టుకుపోతున్నాం.

పెళ్లిళ్లు, పూజలు, బారసాలలు, కర్మకాండలు వంటి మానవ జీవన అనేక క్రతువుల్లో సాధారణంగా ముహూర్తాలు చూడడం కనిపించేది. ఊరి ప్రయాణాలు, అత్తవారింటికి కొత్తకోడలు రావడం, పండగలకు అల్లుళ్ళను పిలవడం వంటి తదితర కార్యక్రమాలకు కూడా మంచి రోజు, తిథి, శకునాలంటూ పట్టించుకోవడం తెలుసు. ఇంట్లో నుంచి కాలు బయటకు పెట్టాలంటే వారం, వర్జ్యం, తిథి, దిశ, ఏ రంగు దుస్తులు ధరించాలి వంటివి పాటించేవాళ్లను కూడా చూస్తుంటాం. రంగురాళ్ళు, రుద్రాక్షల పేరుతో మంచి, చెడు కాలలను నిర్దేశించవచ్చని ప్రచారం చేయడం.. ఇంకాస్త పైత్యం జోడించి రాళ్లు, రప్పలేకాదు.. పేర్లలో మార్పులు చేసి కూడా అదృష్టవంతులై పోవచ్చని చెప్పడం మొదలై చాలాకాలమైంది. పాటించేవాళ్లకి ఇవేమీ విడ్డూరంగా అనిపించవు. వింతగానూ తోచవు. పైగా వారు పాటించే నియమాలన్నీ తమనో ప్రత్యేక వ్యక్తులుగా గుర్తించే స్టేటస్ సింబల్‌గా భావిస్తారు.

మీడియా పాత్ర..

సమాజాన్ని చైతన్యపర్చడంలో మీడియా గొప్ప పాత్ర పోషించాలి. అయితే ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నంగా కనపడుతోంది. ప్రింట్ మీడియాలో 15 ఏళ్ల క్రితం వరకు ఒకటి, రెండు పత్రికల్లో రాశిఫలాల వివరాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు అన్ని ప్రముఖ పత్రికల్లో అవి తప్పనిసరి వార్తలుగా వస్తున్నాయి. ఇక శాటిలైట్ ఛానెళ్ల ప్రారంభమైన కొత్తల్లో ప్రజలను ఆకర్షించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించేవారు. మనుషుల మధ్య సంబంధాలను పెంచడంలో, దూరాన్ని తగ్గించడంలో అవి ఎంతో ఉపయోగపడ్డాయి. ఉదయం వేళ ప్రియమైన నీకు, శుభాకాంక్షలు, యువర్స్ లవింగ్లీ వంటి కార్యక్రమాలతో ఎక్కడెక్కడో ఉన్న బంధువులను, ఆత్మీయులను పెళ్లిరోజులు, పుట్టినరోజు శుభాకాంక్షలతో పలకరించేవారు. స్మార్ట్‌ఫోన్లు వచ్చాక ఆ కార్యక్రమాలు కనిపించకుండా పోయాయి.

ఇప్పుడు వాటి స్థానంలో మూఢత్వ ప్రచారాలు ఊపందుకున్నాయి. రాశిఫలాలు, దేవరాగం, గ్రహం-అనుగ్రహం అంటూ రకరకాల కార్యక్రమాలు ప్రత్యక్షమవుతున్నాయి. ఏ రాశి వారు ఎప్పుడు బయటికి వెళ్లాలి? ఏ రంగు బట్టలు ధరించాలి? ఏ వైపు ప్రయాణించాలి? ఎవరితో మాట్లాడాలి? పెళ్లి కాకపోతే ఏ పూజ చేయాలి? ఏ చెట్టు చుట్టూ తిరగాలి? ఇంట్లో ఏ మూల ఏ వస్తువు పెడితే లక్ష్మీ దేవి మీ ఇంటికి వస్తుంది.. మీ భర్త లేక మీ భార్య మీ మాట వినాలంటే ఏం చేయాలి? పిల్లలు చెప్పిన మాట వినాలంటే ఏం చేయాలి? పరీక్షకు వెళ్లేటప్పుడు ఏ పూజ చేయాలి? ఫస్ట్ ర్యాంకు రావాలంటే ఏ గుడిలో ప్రదక్షిణం చేయాలి?... వంటివి కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు వీటి గురించి ఆరా తీసే వాళ్లు, పాటించే వారు లేరా? అంటే ఉన్నారు. కాని ఎవరి మతాచారం ప్రకారం వారి వారి మతపెద్దల ద్వారా ఈ సమాచారం తీసుకునేవాళ్లు. ఇది వాళ్ల వ్యక్తిగతం. ఎవరికీ దీంతో నష్టం వాటిల్లదు. స్మార్ట్‌ఫోన్లు వచ్చాక ఈ విధమైన ప్రచారం చేసేవాళ్లు కుప్పలుతెప్పలుగా పెరిగిపోయారు. ఎవరికి వారే సొంతంగా వెబ్‌సైట్లు పెట్టుకొని మూఢనమ్మకాలను ప్రచారం చేస్తున్నారు. సమాజాన్ని పెడదోవ పట్టించే ఈ ధోరణి చాలదన్నట్లు ఇప్పుడు మీడియా సాక్షిగా ఇలాంటి సమాచారం అందడం సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

విశ్వవిద్యాలయాల సాక్షిగా..

దేవుడు, దెయ్యం నమ్మేవాళ్లు మనదేశంలో కోకొల్లలు. ఆత్మలు, పునర్జన్మలపై ఏదో ఒక మూల చర్చ జరుగుతూనే ఉంటుంది. దెయ్యాలను వదిలిస్తామని, దేవుడితో మాట్లాడతామని అనేవారు చాలామందే కనిపిస్తారు. వీరి వల్ల సమాజానికి వచ్చిన నష్టం ఏమీ లేదు. కానీ.. దేశంలోనే పేరు గడించిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం 2019 డిసెంబరులో వైద్య విద్యార్హత గలిగిన విద్యార్థులకు ఆరు నెలల 'భూత విద్య' కోర్సు నేర్పిస్తామంటూ ప్రకటించింది. విశ్వవిద్యాలయ స్థాయిలో ఒక మూఢవిశ్వాసాన్ని ప్రచారం చేయడం దేనికి నిదర్శనం? ఇక మన దేశంలో ఆవు పేరుతో చేస్తున్న ప్రచారం అందరికీ తెలిసిందే.. సాధారణంగానే పశువులను ప్రేమించే గుణం మన భారతీయులకు ఉంది. ఆవైనా.. కుక్కైనా.. పిల్లైనా ఎంతో ప్రేమగా పెంచుతారు. కాని కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఆవుకు మతం రంగు పులిమి అది విసర్జించే మలినాలు ఆరోగ్యకరమైనవన్నారు. కరోనా సమయంలో ఆవు మలమూత్రాలే సర్వరోగ నివారిణి అన్నంతగా ప్రచారం చేశారు. ఇంకొంతమంది మరొక అడుగు ముందుకేసి ఆవు ఆక్సిజన్ పీల్చి ఆక్సిజన్ విడుదల చేస్తుందని చెప్పారు. ఇవన్నీ దేనికి దారితీస్తాయి? ఒక పక్క మీడియా.. మరోపక్క పాలకులు ఇలా మూఢవిశ్వాసాలను పెంచిపోషించడం ఈ కాలంలో ఒక ధోరణిగా ప్రబలింది.

సమాజ ధోరణిలో మార్పులు

ఇప్పుడు సమాజంలో వస్తున్న ధోరణులను ఒకసారి పరిశీలిస్తే.. కుల, మతాల పేరుతో జరుగుతున్న దాడులతోబాటు భార్యాభర్త అన్యోన్యత దెబ్బతినడం, వివాహేతర సంబంధాలకు అడ్డొస్తున్నారని ఒకరినొకరు హతమార్చుకోవడం, పిల్లలను కూడా బాధ్యులను చేయడం చూస్తున్నాం. బంధాల మధ్య చీలికలు రావడం ఈ మధ్య కాలంలో ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ధోరణికి కారణమేంటి? ఇది పూర్తిగా వారి వ్యక్తిగతం అనలేం. మనిషి జీవితం, జీవన విధానం వ్యక్తిగతం కావు. అవి సామాజికమైనవి. వ్యక్తి ప్రభావం సమాజం మీద, సమాజ ప్రభావం వ్యక్తి మీద ఎప్పుడూ ప్రభావం చూపిస్తూనే ఉంటాయి.

దేశంలో నెలకొన్న అనేక సామాజిక రుగ్మతలకు మూలం మూఢత్వం. కరోనా వైరస్ కంటే ఇది అత్యంత ప్రమాదకారి. ఏ దేశంలోనైనా, ఏ సమాజంలోనైనా మతం-దేవుడు లాంటి అంశాలు ప్రజల వ్యక్తిగత భావనలు. వాటిపట్ల గౌరవం, నమ్మకం కలిగి ఉండడం, లేకపోవడం కూడా వ్యక్తిగత అంశమే. ఒక వ్యక్తినో.. ఒక మతాన్నో.. నమ్మిన వాళ్ల వల్ల సమాజానికి పెద్దగా నష్టం వాటిల్లదు. కాని అదే నమ్మకానికి మూఢత్వం ఆపాదించడం వల్ల సమాజానికి చేటు వాటిల్లుతోంది. అంధవిశ్వాసంతో తమకు తోచినదాన్ని గుడ్డిగా నమ్మడమే కాక దానికి మతం రంగు పులిమి మూఢనమ్మకాన్ని తిరుగులేని శక్తిగా తయారుచేస్తున్నారు. ఈ మూఢ నమ్మకాలకు ఈ మతం, ఆ మతం అన్న వ్యత్యాసం కనిపించదు. మౌఢ్యం తలకెక్కిన ప్రతి ఒక్కరూ ఇదో ఆచరణీయ అంశంగా పరిగణిస్తున్నారు.

సమస్యలు మూఢత్వంలో నుంచి పుట్టినవి అయినా, మరేరకమైనవైనా వాటి పరిష్కారం వాస్తవికత మీదే ఆధారపడి ఉంటుంది. ఆ సత్యం తెలుసుకోలేనంత కాలం, సామాజికంగా, వైజ్ఞానికంగా చైతన్యం కానంత కాలం సాంకేతికంగా ఎంత పురోగతి సాధించినా ప్రయోజనం ఉండదు. అయితే, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న ప్రగతి వేదిక మీద మూఢత్వాన్ని పెంచి పోషించటమే అత్యంత బాధాకరం. 2022లో ఇలాంటి ధోరణులు, సంఘటనలూ అనేకం చోటు చేసుకోవటం విచారకరం.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి - 522501,
గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

రంగవల్లి



16 చుక్కలు
6 వరుసలు
6 వచ్చేవరకు (సరి చుక్క)

ఎ స్వప్న, మంజుల,
నెల్లూరు.

నేడు పిఎస్-2 అప్‌డేట్

సీనియర్ దర్శకులు మణిరత్నం రూపొందిస్తున్న చిత్రం 'పిఎస్-2'. పిఎస్-1 విడుదలై మంచి విజయాన్ని దక్కించింది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయిన ఈ చిత్రం ప్రమోషన్‌ను భారీ స్థాయిలో జరపలేదు. దాంతో అనుకున్న స్థాయిలో స్పందన రాలేదని బృందం క్లారిటీకి వచ్చింది. అందుకే 'పిఎస్-2' ఇప్పటి నుంచే ప్రమోషన్లు మొదలపెట్టింది. సగం పార్టు మాత్రమే షూటింగ్ పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో 'పిఎస్-2' గురించి బుధవారం అప్‌డేట్ వెల్లడిస్తామని సోషల్‌మీడియా ద్వారా తెలిపింది. దాంతో అభిమానులు ఆనందంతో 'న్యూ ఇయర్ స్పెషల్' అంటూ సంతోషంలో మునిగారు.

పుకార్లు నమ్మొద్దు

పాన్ ఇండియా హీరో ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో చేస్తున్న సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మరోవైపు దర్శకుడు సుకుమార్‌తో లీడింగ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌లో కొత్త సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడంటూ వార్తలు వచ్చాయి. దీనిపూ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ టీం స్పందించింది. 'ఇవన్నీ నిరాధారమైన పుకార్లు. ప్రభాస్-సుకుమార్ కాంబో సినిమా చేయబోతున్నారన్న వార్తల్లో నిజం లేదు. అలాంటి అప్‌డేట్ కానీ ఏదైనా ఉంటే మీడియాతో వెల్లడిస్తాం. ఆ వార్తలను అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా షేర్ చేస్తామని సోషల్ మీడియా ద్వారా స్పష్టత ఇచ్చింది.

ఉక్రెయిన్ యుద్ధంతో లాభపడింది అమెరికానే

- విధ్వంసమే యుఎస్, నాటో లక్ష్యం
- రష్యా విదేశాంగ మంత్రి

మాస్కో : ఉక్రెయిన్‌లో యుద్ధం కొనసాగడం వల్ల అత్యధికంగా లాభపడేది అమెరికానే అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇందులో రహస్యమేమీ లేదు. అమెరికా, దాని నాటో కూటమి దేశాలకే ఉక్రెయిన్‌లో యుద్ధం వల్ల ఎక్కువ లాభం. రష్యాను క్రమంగా బలహీనపర్చి.. అవసరమైతే ధ్వంసం చేయాలనేదే వాటి లక్ష్యం' అని తెలిపారు. వాటిని ఎదుర్కొని నిలబడ్డామని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ దేశాలు ఉమ్మడిగా తమను లక్ష్యించాయని, ఇందుకోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని వాడుకుంటున్నాయని, ఉక్రెయిన్ సంక్షోభానికి ఇదే ప్రధానకారణమని ఆయన విశ్లేషించారు.

పల్లిపట్టు నాగరాజుకు యువ సాహిత్య పురస్కారం

- ఢిల్లీలో అందజేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రచయిత పల్లిపట్టు నాగరాజు కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించిన యువ సాహిత్య పురస్కారాన్ని మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందుకున్నారు. సాహిత్య అకాడమీ అధ్యక్షులు చంద్రశేఖర్ కంబల్, కార్యదర్శి కె శ్రీనివాసరావు తదితర ప్రముఖ సాహితీ వేత్తల సమక్షంలో జరిగిన ఈ కార్యాక్రమంలో నాగరాజుకు యువ సాహిత్య పురస్కారాన్ని అకాడమీ ఉపాధ్యక్షులు మాదవ్ కౌశిక్ అందజేసి సత్కరించారు. 'యాలై పూడ్సింది' కవితా సంపుటికి గాను నాగరాజుకు అకాడమీ యువ సాహిత్య పురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే. నాగరాజు స్వస్థలం చిత్తూరు జిల్లా సత్యవేడులోని రాజగోపాలపురం గ్రామం. 'యాలై పూడ్సింది' అనేది ఆయన తొలి రచన కావడం విశేషం. మొదటి కవితా సంపుటితోనే సాహిత్య పురస్కారం వరించడంతో నాగరాజును పలువురు సాహితీవేత్తలు ప్రశంసించారు. ఇప్పటివరకు ఉమ్మడిశెట్టి సత్యదేవి పురస్కారం, విమలాసతి సాహిత్య పురస్కారం, కొత్తపల్లి నరేంద్రబాబు పురస్కారం, సద్రాజు వేణుగోపాల్ రావు పురస్కారం వంటి పలు ప్రతిష్టాత్మక సాహితీ పురస్కారాలను కూడా నాగరాజు అందుకున్నారు.

ఒపిఎస్ పునరుద్ధరించాలని భారీ ర్యాలీ

నాగపూర్ : ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్) పునరుద్ధరించాలని కోరుతూ మహారాష్ట్రలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నాగపూర్‌లో మంగళవారం మహా ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ ఎయిర్ పోర్ట్ నుండి జీరో మైల్ ఫ్రీడమ్ పార్క్ వరకు ఈ భారీ ర్యాలీ జరిగింది. నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఒపిఎస్) ప్రధానకార్యదర్శి స్థితప్రజ్ఞ, మహారాష్ట్ర రాజ్య జిని పెన్షన్ సంఘటన్ వితేష్ ఖండేకర్ నేతృత్వంలో ఈ 'ఒపిఎస్ సంకల్ప్' యాత్ర సాగింది. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల కర్ణాటకలో మొదలెట్టిన ఒపిఎస్ మహోద్యమం భారత్ దేశ నడి బొడ్డున నాగపూర్‌లో కొనసాగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం విస్తరిస్తుందన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేసే పార్టీలకే తమ కుటుంబ సభ్యులు ఓటు వేసేలా ఉద్యోగులు బాధ్యత తీసుకోవాలని కోరారు. పెన్షన్ సంస్కరణలు కార్పొరేట్లకు లాభం చేకూర్చేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల చెంతకు వైద్య ఆరోగ్య కార్యక్రమాలు: జె.నివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం అందజేసే వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చాల్సిన బాధ్యత సామాజిక ఆరోగ్య అధికారి, ఎఎన్ఎంలదేనని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లలో ఒక ఎఎన్ఎం, ఒక సామాజిక ఆరోగ్య అధికారి (సిహెచ్ఓ-ఎంఎల్‌హెచ్‌పి)ని నియమించామన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అస్సాంలో డీలిమిటేషన్‌కు ఇసి కసరత్తు

న్యూఢిల్లీ : అస్సాంలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పునరవ్యవస్థీకరణ (డీలిమిటేషన్)కు కసరత్తు ప్రారంభించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. ఈ ప్రక్రియ కోసం 2001 జనగణన సమాచారాన్ని ఉపయోగిస్తామని తెలిపింది. 2023 జనవరి 1 నుంచి అస్సాంలో ప్రస్తుతం ఉన్నవి కాకుండా ప్రభుత్వ విభాగాలు కానీ, కార్యాలయాలు కానీ కొత్తగా ఏవీ ఏర్పాటు చేయకుండా నిషేదం విధించాల్సిందిగా ఆ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు ఇసి ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్లు అనుప్ చంద్ర పాండే, అరుణ్ గోయెల్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ప్రస్తుత శాసనసభ గడువు 2026 మే20 వరకూ ఉంది. 14 లోక్ సభ, 126 అసెంబ్లీ, ఏడు రాజ్యసభ స్థానాలు ఉన్నాయి. నవంబర్‌లో కేంద్ర న్యాయ శాఖ నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు అస్సాంలో నియోజకవర్గాల పునరవ్యవస్థీకరణ నిర్వహిస్తున్నట్లు ఇసి తెలిపింది.

టి20లకు హార్దిక్, వన్డేలకు రోహిత్ సారథ్యం

ధావన్, పంత్ ఔట్ ● శివమ్ మావి, ముఖేష్ కుమార్ అరంగేట్రం ● శ్రీలంతో సిరీస్‌కు జట్లను ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: స్వదేశంలో శ్రీలంకతో జరిగే టి20 సిరీస్‌కు తొలిసారి హార్దిక్ పాండ్యా సారథ్య బాధ్యతలను స్వీకరించనున్నాడు. శ్రీలంకతో వచ్చే ఏడాది జరిగే మూడేసి టి20, వన్డే సిరీస్‌లకు బిసిసిఐ మంగళవారం జట్లను ప్రకటించింది. రోహిత్ టి20 సిరీస్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడంతో అతని స్థానంలో హార్దిక్‌కు సారథ్య బాధ్యతలను అప్పగించిన బిసిసిఐ.. వన్డే సిరీస్‌కు మాత్రం రోహిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. లంకతో మూడు టి20ల సిరీస్ జనవరి 3నుంచి, వన్డే సిరీస్ జనవరి 10నుంచి ప్రారంభం కానుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివమ్ మావితో పాటు బెంగాల్ పేసర్ ముఖేష్ కుమార్ తొలిసారి అంతర్జాతీయ టి20ల్లో అరంగేట్రం చేయనున్నారు. శివమ్ మావిని మినీ వేలంలో రూ.5.50కోట్లకు గుజరాత్ టైటాన్స్, ముఖేశ్ కుమార్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.5.50 కోట్లకు కొనుగోలు చేశాయి. మోకాలి గాయం నుంచి కోలుకుంటున్న రవీంద్ర జడేజాకు మరోసారి జట్టులో చోటు దక్కలేదు.

టి20 సిరీస్‌కు జట్టు: హార్దిక్ పాండ్యా(కెప్టెన్), ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, శుభమన్, సూర్యకుమార్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్, చాహల్, అర్ష్‌దీప్ సింగ్, హర్షల్ పటేల్, ఉమ్రాన్ మాలిక్, శివమ్ మావి, ముఖేష్ కుమార్.

వన్డే సిరీస్‌కు జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, షమీ, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, అర్ష్‌దీప్ సింగ్.

ప్రణయ్‌కు కెరీర్ బెస్ట్

5వ ర్యాంక్‌లో చిరాగ్-సాత్విక్ ● బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

లాసన్నె: భారత యువ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ రాయ్ ర్యాంకింగ్స్‌లోనూ సత్తా చాటాడు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) మంగళవారం ప్రకటించిన పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రణయ్ 8వ ర్యాంక్‌లో నిలిచాడు. 30ఏళ్ల కేరళకు చెందిన ప్రణయ్.. 2019లో 34వ స్థానంలో నిలిచి.. క్రమంగా టాప్-10లోపు నిలవడం విశేషం. ఈ ఏడాది జరిగిన బిడబ్ల్యుఎఫ్ టోర్నీలో ప్రణయ్ అద్భుత ప్రదర్శన కనబరిచడం, థామస్ కప్‌ను భారత్ గెలుచుకోవడం, సింగిల్స్ 7 టోర్నీల్లో క్వార్టర్‌ఫైనల్స్, మరో 2టోర్నీలో సెమీస్‌తోపాటు స్విస్ ఓపెన్ రన్నరప్‌గా నిలవడంతో అతని ర్యాంక్ మెరుగుదలకు దోహదపడ్డాయి. ఈ ఏడాది బ్యాంకాక్ వేదికగా జరిగిన థామస్ కప్ ఫైనల్లో భారత్ గెలిచి చారిత్రాత్మక విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక యువ షట్లర్ లక్ష్యసేన్ 7వ ర్యాంక్‌లో, కిదాంబి శ్రీకాంత్ 12వ ర్యాంక్‌లో నిలిచారు. మహిళల సింగిల్స్‌లో కామన్వెల్ క్రీడల స్వర్ణ పతక విజేత పివి సింధు 7వ ర్యాంక్‌లో నిలువగా.. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టి జోడీ 5వ ర్యాంక్‌లో నిలిచారు. ఎంఆర్ అర్జున్-ధ్రువ్ కపిల జోడీ 21వ ర్యాంక్‌లో నిలువగా.. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్-త్రిషా జోలీ జోడీ 17వ ర్యాంక్‌కు ఎగబాకారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇషా భట్నాగర్-తనీషా క్రాస్టో జోడీ రెండు స్థానాలు ఎగబాకి 18వ ర్యాంక్‌కు చేరుకున్నారు.

మహారాష్ట్ర 200 పరుగులకు ఆలౌట్

ఆంధ్ర 58/2

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు తొలి రోజు ఆలౌటైంది. చింతలవలస పివిజి రాజు ఎసిఎ క్రికెట్ మైదానంలో మంగళవారంనుంచి ప్రారంభమైన రంజీ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన ఆంధ్ర జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర జట్టు ఆంధ్ర బౌలర్ల దెబ్బకు తొలి ఇన్నింగ్స్‌లో 200పరుగులకే ఆలౌటైంది. ఎస్-ఎస్ నవెలి 70 పరుగులు, రుతురాజ్ గైక్వాడ్ 28పరుగులు టాప్ స్కోరర్స్. ఆంధ్ర బౌలర్లలో కె.నితీష్ కుమార్ రెడ్డి 15ఓవర్లు వేసి 53 పరుగులు ఇచ్చి 5వికెట్లు, కె.వి.శశికాంత్ 15ఓవర్లలో 44పరుగులు ఇచ్చి 3వికెట్లు తీసి మహారాష్ట్ర బ్యాటర్స్‌ను కట్టడి చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. కెప్టెన్ హనుమ విహారి 15 పరుగులు, రిక్కీ బుయ్ 11 పరుగులతో క్రీజులో ఉన్నారు.

అస్సాంను నిలువరించిన హైదరాబాద్

ఎలైట్ గ్రూప్-బిలో మూడో మ్యాచ్‌లో అస్సాం జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 205పరుగులకే హైదరాబాద్ ఆలౌట్ చేసింది. మిడిలార్డర్ బ్యాటర్స్ స్వరూపమ్(83) అర్ధసెంచరీకి తోడు శిబ్‌శంకర్(25), గోకుల్‌శర్మ(24) బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3వికెట్లు కోల్పోయి 78పరుగులు చేసింది.

వందో టెస్ట్‌లో రెండొందలు

చరిత్ర సృష్టించిన డేవిడ్ వార్నర్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా సీనియర్ ఆటగాడు, ఓపెనర్ డేవిడ్ వార్నర్ చరిత్ర నెలకొల్పాడు. టెస్టు క్రికెట్‌లో వందో టెస్ట్ ఆడుతూ 200పరుగులు చేసిన ఆసీస్ క్రికెటర్‌గా ఈ రికార్డు సాధించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్‌లో 254బంతుల్లో 16ఫోర్లు, 2సిక్సర్ల సాయంతో ద్విశతకం బాదాడు. 100వ టెస్టు ఆడుతూ.. డబుల్ సెంచరీ చేసిన తొలి ఆసీస్, ప్రపంచ క్రికెట్ చరిత్రలో రెండో బ్యాటర్‌గా నిలిచాడు. గతంలో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ తొలి డబుల్ సెంచరీతో మెరిశాడు. ఓవర్‌నైట్ స్కోర్ స్కోర్ వికెట్ నష్టానికి 45పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు 81 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 386 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్(85) అర్ధసెంచరీతో రాణించగా.. హెడ్(48), క్యారీ(9) క్రీజ్‌లో ఉన్నారు. రబడా, నోర్టేకు ఒక్కో వికెట్ దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68